మానేరు జనత
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక



స్కిల్ యూనివర్సిటీలో

# విశ్వకర్మలకు కోర్సు

కరీంనగర్‌లోను స్కిల్ సెంటర్ ఏర్పాటు చేస్తాం

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

కరీంనగర్–జనత న్యూస్ : రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీలో విశ్వబ్రాహ్మణులకు కోర్సును ప్రవేశపెడతామని, కరీంనగర్ హెడ్ క్వార్టర్ లోను స్కిల్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖామంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ విశ్వకర్మల శ్రమ లేనిదే విశ్వంలో ఏ పనీ జరగదని అన్నారు. స్కిల్ యూనివర్సిటీలో

మిగతా 2 లో



మంత్రి వర్గ ఉప సంఘం నిర్ణయాలపై..

# లబ్ధిదారుల్లో ఆశలు !

## కొత్త రేషన్ కార్డులపై సంగ్దిద్ధం

ఆదాయ పరిమితి, నిబంధనలపై ఆందోళన

పెండింగ్ దరఖాస్తులు బుట్టదాఖలు ?

వచ్చే నెలలో కొత్త రేషన్ కార్డుల జారీకి తెలంగాణ సర్కారు ప్రణాళిక రూపొందిస్తోంది. స్మార్ట్ కార్డు ద్వారా బియ్యం పంపిణీ చేయాలనే యోచనలో ఉన్నట్లు మంత్రి వర్గ ఉప సంఘం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక్కడి వరకు బాగానే ఉన్నా..ప్రస్తుతమున్న రేషన్ కార్డుల్లో కోత విధిస్తుందా..? గత ఆదాయ పరిమితినే కొనసాగిస్తుందా.. పెంచనుందా.? కార్డు ద్వారా బియ్యం మాత్రమే సరఫరా చేస్తుందా..లేక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇతర సరుకులు కూడా పంపిణీ చేస్తుందా..? ప్రభుత్వ పథకాల లబ్ధి, ఇతర సంక్షేమాలకు ప్రామాణికంగా స్మార్ట్ కార్డును గుర్తిస్తారా..? కేవలం సరుకులకే పరిమితం చేస్తారా..? ఇలా అనేక సందేహాలు వ్యక్తమౌతున్నాయి.

జనత న్యూస్–కరీంనగర్ ప్రతినిధి : ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధికి రేషన్ కార్డును ప్రమాణికంగా తీసుకుంటున్నాయి ప్రభుత్వాలు. దారిద్రియ రేఖకు దిగువనున్న వారిని గుర్తిస్తూ పెన్షన్, ఇల్లు మంజూరు, రాజీవ్ ఆరోగ్య శ్రీ వైద్య సేవలు, పిల్లలకు స్కాలర్‌షిప్స్, రాయితీ రుణాలు..ఇలా ఆయా శాఖల్లో లబ్ధి కోసం రేషన్ కార్డునే ప్రమాణికంగా తీసుకుంటున్నాయి ప్రభుత్వాలు. గత పదేళ్లుగా రేషన్ కార్డుల జారీ, లబ్ధి తదితర అంశాల్లో గందర గోళ పరిస్థితుల్లో వేలాది కుటుంబాలు లబ్ధి పొందలేక పోయాయి. గతంలో మంజూరు చేసిన కార్డులు, వినియోగంపై అనేక ఆరోపనలున్నాయి. వీటికి పులిస్టాప్ పెట్టాలని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం యోచిస్తుంది. ఇందులో భాగంగా రేషన్ కార్డుల జారీకి

మిగతా 2 లో

# తెలంగాణ ఒక మినీ ఇండియా!



శాంతి భద్రతల పరిరక్షణకు అహర్నిషలు కృషి

రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం

సిద్దిపేటలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

సిద్దిపేట–జనత న్యూస్ : ఉత్తర–దక్షణ భారత్‌కు మధ్య అనుసంధానంగా ఉన్న తెలంగాణ ఇప్పుడు ఓ మినీ ఇండియా అని అభివర్ణించారు రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. సిద్దిపేట జిల్లా కేంద్రంలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన ఆయన పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆ జిల్లా ప్రజలను ఉద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. తెలంగాణ గొప్ప చారిత్రాత్మక వారసత్వమని, 1948 సెప్టెంబర్ 17 భారత్‌లో విలీనమై తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగిన రోజు అని గుర్తు చేశారు. అనాది కాలం నుండి తెలంగాణకు అత్యంత వైభవమైన చరిత్ర, అఖండమైన వారసత్వం ఉందన్నారు. దేశంలోనే పేరు పొందిన శాతవాహన చక్రవర్తుల పాలనకు తొలి మూలాలు తెలంగాణలోనే ఉన్నాయని, తెలుగు తత్వానికి తెలంగాణ అస్తిత్వానికి ఆకృతి ఇచ్చిన కాకతీయ నిర్మాణాత్మక ప్రజారంజక పాలనకు పునాదులు తెలంగాణలోనే పడ్డాయని గుర్తు చేశారు. ప్రథమ ప్రధాని నెహ్రూ చెప్పినట్లు

మిగతా 2 లో



# హామీలన్నీ అమలు చేసి ప్రజా పాలనందిస్తాం..

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు..

హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ

కారుణ్య నియామక పత్రాల అందజేత

సిరిసిల్ల–జనత న్యూస్ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి ప్రజా పాలనను సంపూర్ణంగా అందిస్తామన్నారు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత అమర వీరులకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలసి ఆయన నివాళ్లు అర్పించారు. అనంతరం కలెక్టరేట్‌లో జెండా ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనమై 76 ఏళ్లు పూర్తి చేసుకుందని..ఈ సందర్భంగా సెప్టెంబర్ 17న ప్రజా పాలన దినోత్సవాన్ని తమ ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. 60 ఏండ్ల స్వీయ అస్తిత్వం

మిగతా 2 లో



గణతంత్ర, స్వాతంత్ర దినోత్సవ తరహాలో..

# తెలంగాణ విమోచన వేడుకలు



రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తే కేంద్రం భాగస్వామ్యం

వాస్తవాలు తెలిపేందుకే మూడేళ్లుగా వేడుకలు

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర విభాగాల అధికారులు

హైదరాబాద్ : గణతంత్ర, స్వాతంత్ర దినోత్సవాల తరహాలో తెలంగాణ విమోచన వేడుకలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో కేంద్ర

మిగతా 2 లో



# 100 రోజుల్లో ఇదీ మా ప్రోగ్రెస్...

9 నెలల్లో కాంగ్రెస్ చేసిందేమిటి ?

రైతు ఆదాయాన్ని రెట్టింపు చేయడమే మా లక్ష్యం

మహిళల కోసం రూ.3 లక్షల కోట్లు

హైదరాబాద్ : ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుని అమలు చేసిందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. హైదరాబాద్ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర నాయకులతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఇచ్చిన హామీ లతో పాటు అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. రైతు ఆదాయాన్ని రెట్టింపు చేసేదిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. "మహిళల కోసం

మిగతా 2 లో

# మంత్రి వర్గ ఉప సంఘం నిర్ణయాలపై..
# లబ్ధిదారుల్లో ఆశలు!

మొదటి పేజీ తరువాయి

పకడ్బందీగా విధి విధానాలను రూపొందించే పనిలో ఉంది. వచ్చే నెలలో కొత్త రేషన్‌కార్డుల జారీకి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు మంత్రి వర్గ ఉప సంఘం ప్రకటించడంతో సర్వత్రా చర్చ జరుగుతోంది. 2023 నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ మేరకు రేషన్ కార్డులు జారీ చేసింది కేంద్ర ప్రభుత్వం. అయితే..కేంద్ర ప్రభుత్వ నిబంధనలను కొంత సవరించి అదనంగా లబ్ధిదారులకు రేషన్ కార్డులు చేశాయి గత రాష్ట్ర ప్రభుత్వాలు. దీని ద్వారా అదనపు కార్డుదారులకు అందించే బియ్యం భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో సంవత్సర కుటుంబ ఆదాయం రూ. 1.50 లక్షలు, పట్టణ ప్రాంతాలకు రూ. రెండు లక్షల పరిమితితో కార్డులు జారీ చేశాయి ప్రభుత్వాలు. పదకొండేండ్ల తరువాత ప్రస్తుత సగటు పేద, మధ్య తరగతి కుటుంబ ఖర్చులు, పెరిగిన సరుకుల ధరలకు అనుగుణంగా రేషన్‌కార్డు ఆదాయ పరిమితి పెంచాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. దీనితో పాటు ఎప్పటికప్పుడు రేషన్ కార్డుల జారీ, చేర్పులు%-%మార్పులు చేసే విధంగా చర్యలు చేపట్టాలని పలువురు సూచిస్తున్నారు.

**కరీంనగర్ జిల్లాలో రేషన్ కార్డులు..**

కరీంనగర్ జిల్లాలో రెండు లక్షలా 57 వేలా 752 రేషన్



కార్డులు, 15 వేలా 791 కుటుంబాలకు అంత్యోదయ, మరో 42 మందికి అన్నపూర్ణ కార్డులున్నాయి. రేషన్ కార్డుల ద్వారా ఒక్కో వ్యక్తికి ఆరు కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేస్తుంది ప్రభుత్వం. అంత్యోదయ కుటుంబాలకు 35 కిలోల చొప్పున, అన్నపూర్ణ కార్డు దారులకు 10 కిలోల చొప్పున రేషన్ బియ్యం అందిస్తున్నారు. 2021 జూల్కై మాసంలో జిల్లాలో ఆరు వేలకు పైగా కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశారు. అప్పుడు చేపట్టిన ఎంపిక ప్రక్రియపై అనేక అనుమానాలు వ్యక్తమయ్యాయి. దరఖాస్తు చేసిన వారిలో 25 శాతం మందికి కూడా కార్డులు మంజూరు కాలేదనే ఆరోపనలున్నాయి. గత పదేళ్లుగా వేలాది మంది రేషన్ కార్డుల కోసం అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు.

## కొత్తగా దరఖాస్తులు చేసుకోవాల్సిందేనా..?

రేషన్ కార్డుల మంజూరు కోసం జిల్లాలో సుమారు 15 వేల కుటుంబాలు దరఖాస్తు చేసుకున్నాయి. తహసీల్దార్, జిల్లా కలెక్టరేట్‌లో దరఖాస్తు పత్రాలు అందజేశారు. వీరు కాకుండా సైట్‌లో ఆన్‌ల్కైన్ దరఖాస్తు కోసం సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్నాయి పేద, మధ్య తరగతి కుటుంబాలు. ప్రస్తుత మంత్రివర్గ ఆలోచన తీరు చూస్తే..ఆ దరఖాస్తులు బుట్టదాఖల్కైనట్లే నని అర్థమౌతుంది. రేషన్‌కార్డు లేక పోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆరోగ్య శ్రీ లాంటి వైద్య సేవలకూ ఇనాళ్లూ దూరమైన కుటుంబాలు కరీంనగర్ జిల్లాలో వేల సంఖ్యలో ఉన్నాయి. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైనా పేద, మధ్య తరగతి వర్గాలకు అన్యాయం జరుగకుండా అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేయాలని పలువురు కోరుతున్నారు.

## తెలంగాణ ఒక మినీ ఇండియా !



మొదటి పేజీ తరువాయి

బిన్నత్వంలో ఏకత్వం భారతీయ విశిష్టత అని.. హిందూ, ముస్లిం, సిక్కు, క్రిస్టియన్, బౌద్ధం, జ్కైనం ఇతర మతాల, సంస్కృతుల సంగమ స్థలం మనదేశమని, దేశానికి ప్రతిరూపం లాంటిది తెలంగాణ అని కొనియాడారు. తెలంగాణ ప్రాంతంలో హిందూ, ముస్లిం సహజీవన సంస్కృతి పరస్పర గౌరవం ఎంత గానో విరాజిల్లుతుందన్నారు. మహాత్మా గాంధి అంతటి మహనీయుడు తెలంగాణ ప్రాంత జీవన వైవిధ్యతను గమనించి గంగాల- జమున తెహజీబ్" అని ప్రశంసించారన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక శక్తులను నిర్మూలిస్తూ పోలీసులు ప్రజలతో మమేకమయ్యేలా ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్న అధికారుల సేవలను ఆయన కొనియాడారు. జిల్లా అభివృద్ధిలో భాగస్వాముల్కైన ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, శాంతి భద్రతల నిర్వహణకు అహర్నిశలు చేస్తున్న పోలీసు యంత్రాంగానికి, వైద్యులకు, పారిశుధ్య కార్మికులకు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ స్ఫూర్తితో నిరంతరం ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా అవిశ్రాంతంగా పాటుబడే తెలంగాణ ప్రభుత్వానికి అండగా నిలుద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, కమీషనర్ అనురాధ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



చిగురుమామిడి జనత న్యూస్: మండలంలో ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.మండలంలోని అన్ని గ్రామా పంచాయతీ కార్యాలయంలో సంబంధిత అధికారులు జెండా ఆవిష్కరణ చేశారు. మండల తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు రమేష్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడివో ఖజా మొహియుద్దీన్, ప్రాథమిక సహకార సంఘంలో చైర్మన్ జంగా వెంకటరమణ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం మట్టెల సంపత్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి, మాజీ జడ్పీటిసి గీకురు రవీందర్, సిపిఐ మండల కార్యదర్శి లక్ష్మారెడ్డి, వైస్ చైర్మన్ మహేందర్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు ఐ రెడ్డి సత్యనారాయణ రెడ్డి, దాసరి ప్రవీణ్ కుమార్ నేత, చిట్టుమల్ల రవీందర్, పోలు స్వప్న, ముద్రకోల రాజయ్య, లచ్చిరెడ్డి, సంజీవ్, రమేష్, ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్కిల్ యూనివర్సిటీలో విశ్వకర్మలకు కోర్సు



మొదటి పేజీ తరువాయి



విశ్వకర్మల న్కైపుణ్యాన్ని పెంపొందించే కోర్సును ప్రవేశపెడతామని తెలిపారు. కులవృత్తులను ప్రోత్సహించడంలో ప్రభుత్వం ముందుంటుందని తెలిపారు. కుల వృత్తిదారులకు ఆదాయం కల్పించే మార్గాలను అన్వేషిస్తున్నామని అన్నారు. పరిశ్రమలను ప్రోత్సహించి ఉపాధి కల్పించేందుకు ప్రయత్నిస్తామన్నారు. కరీంనగర్‌లో విశ్వకర్మలు భవనం నిర్మించుకునేందుకు ప్రభుత్వ స్థలం పరిశీలించాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ పథకాన్ని కూడా ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చ్కైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, బీసీ సంక్షేమ అధికారి అనిల్, విశ్వకర్మ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## హామీలన్నీ అమలు చేసి ప్రజా పాలనందిస్తాం..

మొదటి పేజీ తరువాయి



కోసం ఉద్యమించి స్వ రాష్ట్రంగా అవతరించిన తెలంగాణ నేడు అభివృద్ధి పథంలో ముందంజలో ఉన్నదని చెప్పారు. ప్రజల ఆకాంక్షల అనుగుణంగా రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతోందని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గుర్తు చేస్తూ..జిల్లాలోని ప్రజలకు కలిగిన లబ్ధిని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ముగ్గురికి కారుణ్య నియామకపు పత్రాలను ఆది శ్రీనివాస్ అందజేశారు. పరిశ్రమల శాఖ నుంచి టీ ప్రైడ్ కింద 17 మంది ఎస్టీలు, 36 మంది ఎస్సీలకు, ఇద్దరు దివ్యాంగులకు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల ఆర్డీవో రమేష్, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిరిసిల్ల తహసిల్దార్ మొహినోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## 100 రోజుల్లో ఇదీ మా ప్రోగ్రెస్ ...

మొదటి పేజీ తరువాయి

రూ.3 లక్షల కోట్ల కేటాయించామని, రైతుకు కనీస మద్దతు ధర కోసం రూ.2 లక్షలు కోట్లు కేటాయించామని, ముద్రా రుణపరిమితిని పెంచినట్లు తెలిపారు. రూ.5.36 లక్షల కోట్లతో 3 కోట్ల ఇండ్ల నిర్మాణమే లక్ష్యంగా పెట్టుకున్నామని, 75 వేల మెడికల్ సీట్లను అదనంగా మంజూరు చేసిట్లు తెలిపారు. మూలధన వ్యయం కింద మౌలిక సౌకర్యాల కల్పనకు రూ.11 లక్షల 11 వేల కోట్లు కేటాయించామని, బంగారం, వెండి, ప్లాటినంపై కస్టమ్స్ ఛార్జీలను తగ్గించినట్లు వివరించారు. రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వచ్చి 9 నెలల్కైందని, 6 గ్యారంటీలను కూడా ఎందుకు అమలు చేయలేకపోయిందని ప్రశ్నించారు. 9 నెలల మీ పాలనలో నెరవేర్చిన హామీలపై సమాధానం చెప్పాలని, లేనిపక్షంలో ప్రజలు కాంగ్రెస్ ను క్షమించబోరని అన్నారు. మోదీ 100 రోజులపాటు రైతులు, యువత, మహిళలు సహా అన్ని వర్గాల అభ్యున్నతికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. మౌలిక వసతులు, కనెక్టివిటీ కోసం రూ. 3 లక్షల కోట్ల విలువైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాజెక్టులను రూపొందించినట్లు తెలిపారు. 50 వేల 600 కోట్ల రూపాయలతో 8 నేషనల్ హైస్పీడ్ రోడ్ కారిడార్లను ఏర్పాటు చేయబోతున్నామని పేర్కొన్నారు. న్యాయంపై దృష్టి సారించి మూడు కొత్త క్రిమినల్ చట్టాలు ప్రవేశపెట్టడంతోపాటు పేపర్ లీక్‌లను నివారించేందుకు పబ్లిక్ ఎగ్జామినేషన్స్ యాక్ట్ ను అమలు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా విశ్వకర్మ పూజ మహోత్సవం



చిగురుమామిడి జనత న్యూస్: విరాట్ విశ్వకర్మ భగవానుని యజ్ఞ మహోత్సవం సందర్భంగా చిగురుమామిడి మండలంలోని అన్ని గ్రామాలలో విశ్వబ్రాహ్మణ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో విశ్వకర్మ భగవానుని చిత్రపటాన్ని శోభయాత్రగా తీసుకెళ్లి పూజాధికాలు నిర్వహించి విశ్వకర్మ పతాక ఆవిష్కరణ చేసి తీర్థప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమాలలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి సదాచారి, ఉపాధ్యక్షులు అనుమోజు బాలకృష్ణమాచారి, కోశాధికారి గుగ్గిళ్ళ వేణుమాధవ్ ఆయా గ్రామాల విశ్వబ్రాహ్మణ ముఖ్య బాధ్యులు పోలోజు సదాచారి, రాంపల్లి వెంకట చారి, కందుకూరి సత్యనారాయణ, వేమునూరు సంపత్, రంగు రాజేందర్, పోలోజు వెంకటరాజం, కొత్తపెల్లి శ్రీకాంత్, రామోజీ కృష్ణమాచారి, చొప్పదండి సదాచారి, సిలుమోజు శ్రీకాంత్, రాజు, విష్ణు, లక్ష్మీనారాయణ, రాజయ్య, విశ్వపతి వెంకటేష్, కందుకూరి సత్యనారాయణ లక్ష్మణ్, శ్రీరామోజు రాములు, మణికంఠ, జగదీశ్వర్,శ్రీనివాస్, సంపత్, రాములు, రాజయ్య, సత్తయ్య, సదాచారి, బ్రహ్మచారి,రవీంద్ర చారి వివిధ సంఘాల నాయకులు కంది తిరుపతి రెడ్డి, శ్రీమూర్తి రమేష్, కాశవేణి నరసయ్య జీల సంపత్, గందే సంపత్, నునుగొప్పుల ఐలయ్య,గందే రమేష్,బొల్లి శ్రీనివాస్, ఎనగందుల లక్ష్మణ్, కాపాటి ,రాజయ్య, శ్రీనివాస్, తిరుపతి, రాజు,వెంకటేష్,కొండయ్య, చంద్రయ్య,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## గణతంత్ర, స్వాతంత్ర దినోత్సవ తరహాలో..
## తెలంగాణ విమోచన వేడుకలు

మొదటి పేజీ తరువాయి



మంత్రి కిషన్ రెడ్డితో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తే కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యమౌతుందన్నారు. తెంగాణ అభివృద్ధికి మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సాకారం మరువ లేనిదన్నారు. భవిష్యత్తులోనూ ఈ సహకరాన్ని కొనసాగించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందన్న ఆయన..రాజకీయాలను పక్కనపెట్టి అందరం కలిసికట్టుగా అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. భావితరాలకు వాస్తవాలు తెలువాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం మూడేండ్ల నుంచి తెలంగాణ విమోచన దినోత్సవాలను నిర్వహిస్తోందని.. ఈ అవకాశాన్ని కల్పించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ , కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ పోరాటం ఏ వర్గానికో, ఏ పార్టీకో వ్యతిరేకం కానే కాదన్నారు. దేశభక్తులకు, దేశ విభజన ద్రోహులకు మధ్య జరిగిన పోరాటమని..దేశాన్ని ఐక్యం చేసే నినాదంతోనే 'ఆపరేషన్ పోలో' పేరుతో పోలీస్ యాక్షన్ షురూ చేసి నిరంకుశ నిజాం నుండి విముక్తి కల్పించారని కొనియాడారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచలోనే 5వ స్థానానికి చేరిందని, భారతదేశం సాధిస్తున్న ప్రగతిని లోకమంతా కీర్తిస్తుందన్నారు. ప్రజా పాలన దినోత్సవం అంటే ఒక్క రోజే పాలన చేసి, మిగిలిన రోజులు దోసుక తినడమా? కాంగ్రెస్ ప్రభుత్వంపై మండి పడ్డారు కేంద్ర మంత్రి బండి సంజయ్. 6 గ్యారంటీ లను అటకెక్కించి ప్రజలను ఏమార్చడమే 'ప్రజా పాలనా దినోత్సవానికి గీటురాయి' అనుకోవాలా..అ ని ప్రశ్నించారు. పిడికెడు మంది రజకార్ల వారసుల కోసం బానిసలుగా మారి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించకపోవడం ఎంత వరకు న్యాయమో ఆలోచించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐఎస్ఎఫ్ డ్కైరెక్టర్ జనరల్ ఆర్.ఎస్.భట్టి , సీఆర్పీఎఫ్ డ్కైరెక్టర్ జనరల్ అనీశ్ దయాళ్ సింగ్ , కేంద్ర సాంస్ర్కతిక శాఖ జాయింట్ సెక్రటరీ ఉమా నందూరి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఆశ్రమానికి అండగా ఉంటాం

**వొడితల కుటుంబ సభ్యులు**




హుజురాబాద్, సెప్టెంబర్ 17 జనతా న్యూస్: హుజురాబాద్ మండలంలోని సాయి దివ్యాంగుల పాఠశాలకు, ఆశ్రమానికి ఎల్లవేళలా అండగా ఉంటామని స్వర్గీయ మాజీ రాజ్యసభ సభ్యులు వొడితల (సింగాపురం) రాజేశ్వర్ రావు కుటుంబ సభ్యులు అన్నారు. మంగళవారం రాజేశ్వరరావు సతీమణి స్వర్గీయ శారదా దేవి గారి వర్ధంతి సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు వొడితల కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఆటోనగర్ యూనియన్ ప్రెసిడెంట్ పరంకుశం కృష్ణ స్వామి దంపతులు, డాక్టర్ బుచ్చిబాబు , సంతోష్, ప్రముఖ వ్యాపారవేత్త ముక్క బాబాన్న, పాఠశాల వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు, ఆశ్రమ సిబ్బంది పిల్లల తల్లిదండ్రులు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

మానేరు
జనత
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక

## మార్కెట్ యార్డ్ లో జెండా ఆవిష్కరించిన నూతన చైర్మన్

**తెలంగాణ అమరులను స్మరించిన చైర్మన్ పులి కృష్ణ.**



జనత న్యూస్ బెజ్జంకి : తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని బెజ్జంకి మండల వ్యవసాయ మార్కెట్ యార్డు లో నూతన చైర్మన్ పులి కృష్ణ మంగళవారం జాతీయ జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ రజాకార్ల పాలనలో తెలంగాణ నిరుపేదలు ఎందరో బలయ్యారని, ఆ రోజులను చరిత్ర పుస్తకాలలో చదివితే కండ్ల వెంట నీరు ఆగదని, ఆనాటి పోరాట యోధులు దొడ్డి కొమురయ్య, కొమరం భీమ్, చాకలి ఐలమ్మ, రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, తోమోజు నారాయణ, ( బేగంపేట్) అనభేరి ప్రభాకర్ రావు ల పోరాటం, భారత సైన్యం కృషి వల్ల నిజాం నిరంకుశ చర నుండి విముక్తులం అయినాము అని గుర్తు చేశారు. అనంతరం మార్కెట్ సెక్రటరీ వెంకటయ్య ఆధ్వర్యంలో మార్కెట్ పాలకవర్గం బాడీ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు పులి సంతోష్ గౌడ్, బోనాల మల్లేశం, బండిపెల్లి రాజు గౌడ్, మచ్చ కుమార్, నల్ల చంద్ర రెడ్డి, నరసయ్య, మాతంగి అనిల్, న్యాలపట్ల కనుకయ్య, చాడ మౌనిక సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో ఘనంగా ప్రజా పాలన వేడుకలు



పెద్దపల్లి–జనత న్యూస్ : పెద్దపల్లి జిల్లాలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కలెక్టరేట్ కార్యాలయంలో రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్ పర్సన్ నేరెళ్ల శారద హాజరు కాగా..ఆమెకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఘన స్వాగతం పలికారు. ఏటా సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని గుర్తు చేశారు. 1948 సెప్టెంబరు 17న రాచరిక పాలన ముగిసి తెలంగాణలో ప్రజాస్వామిక పాలన శకం ఆరంభమైన సందర్భాన్ని గుర్తుచేసుకుంటూ ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే విజయ రమణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష , రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ (రెవిన్యూ), అదనపు కలెక్టర్ అరుణ శ్రీ (స్థానిక సంస్థలు), డీసిపి చేతన, ఎసిపి గజ్జి కృష్ణ, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిదులు, నాయకులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా 'స్వచ్ఛత హి సేవ'

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

**17 సెప్టెంబర్ నుంచి అక్టోబర్ వరకు కార్యక్రమాలు**




సిరిసిల్ల–జనత న్యూస్ : సిరిసిల్ల జిల్లాలో నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టం సమీకృత కలెక్టరేట్ లోని తన చాంబర్‌లో స్వచ్ఛత హి సేవ కార్యక్రమ ఫ్లెక్సీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం క్రింద చేపట్టాల్సిన కార్యక్రమ షెడ్యూల్ వివరాలను స్వచ్ఛ భారత్ మిషన్ అధికారి జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 17 సెప్టెంబర్ నుంచి అక్టోబర్ 2 వరకు ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు, ఆర్ట్ పోటీలు నిర్వహించాలని, పారిశుధ్య నిర్వహణ, ప్రాముఖ్యత పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. గ్రామాలలో శ్రమదానం నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, ఆసుపత్రులు, పంచాయతీ భవనాలు మొదలగు ప్రజాసంచార ప్రదేశాలను శుభ్రం చేయాలని, శుక్రవారం డ్రై డే నిర్వహిస్తూ నీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. గ్రామాలలో తాగునీటి సరఫరా నాణ్యతను పరిశీలించాలని, పారిశుధ్యం పై ఇంటింటా ప్రచారం నిర్వహించాలని, రోడ్లపై వేసిన చెత్త తొలగింపు, అవసరమైన కమ్యూనిటీ ఇంకుడు గుంతల నిర్మాణం, తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, స్వచ్ఛ భారత్ మిషన్ అధికారి సురేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు..

**ప్రభుత్వోన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ జాతీయ పతాకావిష్కరణ**



పెద్దపల్లి,జనత న్యూస్: జిల్లాలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ నిర్వహించారు. జిల్లా సమీకృత కలెక్టరేట్ సమీపంలోని రేడ్ గ్రౌండ్స్ లో అధికారికంగా నిర్వహించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రజా పాలన వేడుకల్లో కలెక్టర్ కోయ శ్రీ హర్ష జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజా పాలనలో ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని, ప్రభుత్వం జారీ చేసే మార్గదర్శకాలు ఉత్తర్వులను ఉద్యోగులు పకడ్బందీగా అమలు చేయాలని పేర్కొన్నారు.జిల్లాలోని గ్రామ పంచాయతీలలో, మున్సిపాలిటీలలో కూడా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

# మండలంలో వివిధ పార్టీల సందడి

**ప్రజా పాలన దినోత్సవంతో కాంగ్రెస్ పార్టీ.**

**తెలంగాణ విమోచన దినోత్సవంతో బిజెపి.**

**వేరువేరుగా జాతీయ జెండా ఆవిష్కరణ.**

**దేశ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన బిజెపి శ్రేణులు.**

**కాంగ్రెస్ పార్టీ చర్యలను వ్యతిరేకిస్తూ మండల బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం.**



జనత న్యూస్ బెజ్జంకి : నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడిన భారత సైన్యం పీడిత తెలంగాణ ప్రజలకు ప్రజాస్వామ్య స్వేచ్ఛ వాయువులు అందించిన రోజును పురస్కరించుకొని మంగళవారం సెప్టెంబర్ 17 ప్రజా పాలన దినోత్సవం గా మండల కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ విమోచన దినోత్సవంగా మండల బిజెపి పార్టీలు, మండల కేంద్రంలో ఆయా పార్టీ కార్యాలయాలలో వేరువేరుగా జాతీయ జెండాలను ఆవిష్కరించి సంబరాలు జరుపుకున్నాయి. మరోపక్క బిజెపి పార్టీ నాయకులు దేశ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజును పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు బండిపెల్లి రాజు గౌడ్, పులి సంతోష్ గౌడ్, వివిధ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు మానాల రవి, అక్కరవెని పోచయ్య, లింగాల శ్రీనివాస్, ఐలేని శ్రీనివాస్ రెడ్డి, కత్తి రమేష్ గౌడ్, జెల్ల ప్రభాకర్ యాదవ్, రవి యాదవ్, బండి వేణు యాదవ్, పరిష సంతోష్, ఇప్కిల్ల ఐలయ్య , కట్ట కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

బిజెపి నాయకులు, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కొలిపాక రాజు , కిషన్ మోర్చా రాష్ట్రకార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షులు కొత్తపేట రామచంద్ర, పట్టణ అధ్యక్షులు సంఘ రవి, నాయకులు దొమ్మాటి రాములు, వడ్లూరి శ్రీనివాస్, యువ మోర్చా నాయకులు తూముల రమేష్, గంప రవికుమార్, రావుల బాల్ రెడ్డి, బుర్ర కిషన్, మహేందర్, శీలం వెంకటేష్, అన్నాడి అజిత్ రెడ్డి, నిరంజన్, కోడి ముంజ రాజు, గుంటి సాయిచంద్ తదితరులు పాల్గొన్నారు.

**పాలాభిషేకం తో బిఆర్ఎస్ పార్టీ**

కాంగ్రెస్ పార్టీ సచివాలయం ఎదుట మాజీ ప్రధాని కీ :శే : రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటును వ్యతిరేకిస్తూ మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మండలంలోని గుండారం గ్రామంలో గల తెలంగాణ తల్లి విగ్రహాన్ని పాలాభిషేకంతో శుద్ధి చేసి నిరసన తెలిపారు. తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ నాయకులకు తాకట్టు పెట్టారని నినాదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి, నాయకులు లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, కచ్చు రాజయ్య, దుంబాల రాజమహేందర్ రెడ్డి, హనుమండ్ల లక్ష్మారెడ్డి, ఎలుక దేవయ్య, బొమ్మ కంటి రామలింగారెడ్డి, బిగుల్ల మోహన్, తాళ్లపల్లి భీమయ్య, పాల్గొన్నారు.





## సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ సిగ్గుమాలిన చర్య...

**బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య**

**చిన్న మూల్కనూర్ లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం**




చిగురుమామిడి జనత న్యూస్:రాష్ట్ర సచివాలయం,తెలంగాణ అమరజ్యోతి మధ్యలో ఉండాల్సిన తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టడంపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.చిగురుమామిడి మండలం చిన్న మూల్కనూర్ గ్రామంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని శుద్ధి చేసి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మామిడి అంజయ్య మాట్లాడుతూ సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడాన్ని తెలంగాణ అస్తిత్వాన్ని తాకట్టు పెట్టే సిగ్గుమాలిన చర్యగా మండిపడ్డారు.తెలంగాణ తల్లిని అవమానించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన చర్యను తెలంగాణ వాదులంతా ముక్తకంఠంతో ఖండిస్తున్నారన్నారు.తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టేందుకు ఆ స్థలాన్ని మాజీ సీఎం కేసీఆర్ ఎంపిక చేశారని చెప్పారు. అట్టి స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు.తెలంగాణ ఉద్యమానికి ఎలాంటి సంబంధం లేని వ్యక్తి విగ్రహాన్ని అక్కడ ఎలా పెడతారని మండిపడ్డారు. ఢిల్లీ బాసుల మెప్పుకోసం సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఆత్మగౌరాన్ని తాకట్టు పెడుతున్నారని ధ్వజమెత్తారు.చేసిన తప్పును సరిదిద్దుకొని తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి,నాయకులు సాంబారి కొమురయ్య, పెనుకుల తిరుపతి, మండల ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు,పెసరి రాజేశం, సిద్ధంకి రాయమల్లు, గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర తిరుపతి గౌడ్,గీట్ల తిరుపతిరెడ్డి,కొమ్ము కొమరయ్య,నాయకులు పెరాల తిరుపతిరావు, బరిగెల సదానందం, కయ్యం సారంగం, కయ్యం వీరయ్య పటేల్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పారదర్శక ప్రజాపాలన అందించడమే కాంగ్రెస్ లక్ష్యం

**కాంగ్రెస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి**



ఇల్లంతకుంట జనతా న్యూస్ ప్రజలందరికీ పారదర్శకమైన ప్రజాపాలన అందించే లక్ష్యంతోనే కాంగ్రెస్ పార్టీ ముందుకు నడుస్తుంది అని కాంగ్రెస్ పార్టీ మానకొండూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుల వెంకటి అన్నారు. మంగళవారం రోజున ప్రజా పరిపాలన దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు పార్టీ అధ్యక్షుడు భూంపెల్లి రాఘవరెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశాడు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి, భాగ్యలక్ష్మి బాలరాజ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, ఇతర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ ముఖ్య నేతలు, కాంగ్రెస్ పార్టీ ఇల్లంతకుంట మండల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పసుల వెంకటి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలన, పారదర్శక పాలనతో సమాజంలో అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. సోనియా గాంధీ కృషితోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణను అన్ని రంగాల్లో అగ్ర భాగాన ఉంచేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అన్నింటినీ నెరవేర్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని తెలిపారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ స్ఫూర్తితో నిరంతరం ప్రజా శ్రేయసే లక్ష్యంగా అవిశ్రాంతంగా పాటుపడుతున్న తెలంగాణ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని రాఘవరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తాట్ల వీరేశం ఐ రెడ్డి సురేందర్ రెడ్డి మచ్చ రాజేశం సుధగోని తిరుపతి గౌడ్ కేతిరెడ్డి వెంకట్రెడ్డి కొమ్ముల నర్సింగం టౌన్ అధ్యక్షుడు మామిడి నరేష్ గ్రామ శాఖ అధ్యక్షులు మంద పెద్ద బాల్ రెడ్డి పర్స ఐలయ్య నేరాల విజయ్ ఎలుక అనిల్ జేరుపోతుల కుమార్ మచ్చ దాస్ ముజాఫర్ బత్తిని నారా గౌడ్ కాసు పాక శంకర్ కాసుపాక రమేష్ నరేష్ ముత్యం సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ బెటాలియన్‌లో ప్రజాపాలన వేడుకలు



తంగళ్లపల్లి–జనత న్యూస్ : రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం సర్ధాపూర్ 17వ పోలీసు బెటాలియన్‌లో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బెటాలియన్ కమాండెంట్ శ్రీనివాస్ రావు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆనాడు సర్దార్ వల్లభాయ్ పటేల్ సెప్టెంబర్ 13 నుండి సెప్టెంబర్ 17 వరకు ఆపరేషన్ పోలో అనే సైనిక చర్య జరిపి హైదరాబాద్ రాజ్యంను భారత యూనియనులో కలపడంతో హైదరాబాద్ రాష్ట్రం ఏర్పడి రాష్ట్ర ప్రజలకు విముక్తిని కలిగించారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17 ను తెలంగాణా విమోచన దినోత్సవంగా పాటిస్తారు. తెలంగాణ ప్రాంతానికి నిజాం పాలన నుంచి విముక్తి కలిగిన సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ సాంబశివరావు, రాందాస్ , ఉదయ్ భాస్కర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ప్రమీల,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా పాలన దినోత్సవంలో వెలిచాల..



హైదరాబాద్ : హైదరాబాదులోని గాంధీభవన్‌లో మంగళవారం నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పాల్గొన్నారు. పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించగా.. మాజీ ఎంపీ వి హనుమంతరావు, ఎమ్మెల్యే దానం నాగేందర్, ఇతర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ ముఖ్య నేతలతో పాటు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలన, పారదర్శక పాలనతో సమాజంలో అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. సోనియా గాంధీ కృషితోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణను అన్ని రంగాల్లో అగ్ర భాగాన ఉంచేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అన్నింటినీ నెరవేర్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని తెలిపారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ స్ఫూర్తితో నిరంతరం ప్రజా శ్రేయసే లక్ష్యంగా అవిశ్రాంతంగా పాటుపడుతున్న తెలంగాణ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని వెలిచాల రాజేందర్ రావు సూచించారు.

మానేరు జనత
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
Regional
బుధవారం 18 సెప్టెంబర్ 2024


# చరిత్రను వక్రీకరిస్తున్న ప్రతిపక్షాలు

**సెప్టెంబర్ 17ను ప్రజా పాలన దినంగా పాటించాలి**

**డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



కరీంనగర్-జనత న్యూస్ : సెప్టెంబర్ 17 హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైన రోజును ప్రతిపక్షాలు వక్రీకరిస్తున్నాయన్నారు డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ. తెలంగాణ కాంగ్రెస్ పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కంచారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి మాట్లాడుతూ..1948 సెప్టెంబర్ 17న లో నిజాం పరిపాలనలో ఉన్న హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడం ద్వారా తెలంగాణకు స్వాతంత్రం వచ్చిందని గుర్తు చేశారు. కొంతమంది దీనిని విమోచన దినంగా చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నాటి భారత జాతీయ కాంగ్రెస్ ప్రభుత్వంలో రక్షణ శాఖ మంత్రిగా ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆదేశాలతో నిజాం ప్రభువు హైదరాబాద్ ను భారతదేశంలో విలీనం చేయడానికి అంగీకరించినట్లు చరిత్ర చెబుతుందన్నారు. సెప్టెంబర్ 17ను నేటి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన దినముగా ప్రకటించడం హర్షనీయమని, ప్రజల మధ్య మతాల పేరుతో చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్న బిజెపి పార్టీ పట్ల అప్రమత్తంగా ఉండదాలని కార్యకర్తలకు ఆయన సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన మేరకు 2029 లో దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయనుందని ప్రధానిగా రాహుల్ గాంధీ ఎర్రకోటపై జాతీయ జెండాను ఎగురవేయడం తథ్యమని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మడుపు మోహన్, చర్ల పద్మ, ముస్తాక్ అహ్మద్, వెన్న రాజ మల్లయ్య, గడ్డం విలాస్ రెడ్డి, మల్లికార్జున రాజేందర్, లింగంపల్లి బాబు ,అహమ్మద్ అలీ, విక్టర్, సిరిపురం నాగప్రసాద్, ముల్కల ప్రవీణ్, రామిడి రాజిరెడ్డి, ముక్క భాస్కర్, కోడూరి రవీందర్ గౌడ్, వంగల విద్యాసాగర్, నాగుల సతీష్, సిరికొండ శివప్రసాద్, కుంభాల రాజకుమార్, గంగుల దిలీప్, నూనె గోపాల్ రెడ్డి, రామిడి తిరుపతి, మాదాసు శ్రీనివాస్, హాజీ, పర్వత మల్లేశం ,ముల్కల యోనా కవిత, మెతుకు కాంతయ్య, నెల్లి నరేష్ ,అంతగిరి వినయ్, పురంధ్ల రమేష్, మాలోతు మహాలక్ష్మి, హసీనా ,కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, లింగంపల్లి సత్యం, సరళ రతన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ మహిళలకు మెరుగైన వసతులు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ల్యాబ్ పరీక్ష ఫలితాలు వేగవంతంగా అందించాలని సూచన**

**మాతా శిశు సంరక్షణ కేంద్రం ఆకస్మికంగా తనిఖీ**



పెద్దపల్లి,జనత న్యూస్: మాతా శిశు ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు మెరుగైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపెల్లి పట్టణంలో ఉన్న మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ విభాగం,మందుల విభాగం, చిన్నపిల్లల వైద్య విభాగాలను పరిశీలించిన కలెక్టర్ ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవ వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆస్పత్రిలో గర్భిణీ స్త్రీలు కూర్చునే విధంగా సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, 3 సీటర్ బెంచ్ లను వెంటనే అవసరమైన మేర కొనుగోలు చేయాలని ఆదేశించారు.ఆస్పత్రిలో నిర్వహించే ల్యాబ్ పరీక్షల ఫలితాలు వేగవంతంగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఆశా కార్యకర్తలతో ముచ్చటించిన కలెక్టర్ క్షేత్రస్థాయిలో గర్భిణీ స్త్రీలకు మెరుగైన సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు.ఆర్ఎంఓ డాక్టర్ రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి మోడి జన్మదిన వేడుకలు



కరీంనగర్,జనత న్యూస్:కరీంనగర్ జిల్లా కోర్టు న్యాయవాదుల సమావేశం హల్ లో జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ కటకం శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ప్రధాన మంత్రి మోడి జన్మదిన వేడుకలు మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బెతి మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు టి రఘువీర్, కార్యవర్గ సభ్యుడు బెజ్జంకి శ్రీకాంత్,బీజేపీ సీనియర్ నాయకులు, న్యాయవాది కోమల ఆంజనేయులు,కాసుగంటి మాధవ రావు,పి ప్రభాకర్ రావు,రాజ్ కుమార్ గుప్త, కె.చంద్ర మౌళి,ఆర్ కిరణ్ సింగ్,ఎస్.శ్రీధర్ రావు, రమేష్,ఆనంద్,సంపత్ పాల్గొన్నారు.

## అంబులెన్స్ డ్రైవరుకు ఏడాది జైలు శిక్ష

గజ్వేల్,జనత న్యూస్: నడుచుకుంటూ వెళ్తున్న వృద్ధుడిని డికొట్టి మృతికి కారణమైన నేరస్తునికి న్యాయమూర్తి ఏడాది జైలు శిక్ష విధించినట్టు గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కేసు వివరాలు సైదా వెల్లడించారు.
గజ్వేల్ నుండి దౌల్తాబాద్ వెళ్తుండగా జాలిగామ అంబేద్కర్ స్టాచ్ వద్ద నడుచుకుంటూ వెళుతున్న గంగాల పోచయ్య(60), నవ్య(10) ఇరువురిని డిసెంబర్ 14,2020న నేతి సంతోష్ గౌడ్(34)తన అంబులెన్సుతో డికొట్టగా గాయాలయ్యాయి. వృద్ధుడు పోచయ్య ఆస్పత్రిలో చికిత్స పొందుతూ జనవరి 07,2021న మృతిచెందాడు.అప్పటి గజ్వేల్ ఎస్ఐ అశోక్ కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించి పై నేరస్తుని అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండుక తరలించారు.సిద్దిపేట ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు జడ్జి యస్. స్వాతి రెడ్డి కేసు పూర్వపరాలు పరిశీలించి నేరస్తుడు సంతోష్ గౌడు కు ఏడాది జైలు శిక్ష విధించినట్టు తెలిపారు.నేరస్తునికి శిక్ష పడడానికి విధులు నిర్వర్తించిన కోర్టు కానిస్టేబుల్లు దేవేందర్,అభిలాష్,వెంకన్న,హెడ్ కానిస్టెబుల్ లోకేశ్వర్ ను సీపీ అభినందించారు.

## రాచరికాన్ని తెంచుకుని ప్రజాస్వామ్యంలోకి..

**రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద**

**ఆర్థిక క్రమశిక్షణతో గ్యారంటీ పథకాల అమలు**

**ఇందిరా మహిళా శక్తితో మహిళల ఆర్థిక ఎదుగుదల**

**అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలతో మౌళిక వసతుల కల్పన**





పెద్దపల్లి,జనత న్యూస్: రాచరిక పాలనను తెంచుకుని ప్రజాస్వామ్యంలోకి హైదరాబాద్ సంస్థానం విలీనమైన రోజున తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద పాల్గొన్నారు.పోలీసు గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకావిష్కరణ చేశారు.శారధ మాట్లాడుతూ తెలంగాణ ప్రజాస్వామిక స్వేచ్ఛను పొందడం కోసం ఆనాటి యావత్ సమాజం ఉద్యమించిందని, ఆదివాసీ యోధుడు కొమురం భీమ్,దొడ్డి కొమురయ్య,రావి నారాయణ రెడ్డి,స్వామి రామానంద తీర్థ, భీంరెడ్డి నర్సింహారెడ్డి, వీర వనిత చాకలి ఐలమ్మ, ప్రజా ఉద్యమానికి సేనాధిపతిగా నిలిచిన ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవి, బొమ్మగాని ధర్మభిక్షం గౌడ్, దేవులపల్లి వేంకటేశ్వర్ రావు, బద్దం ఎల్లారెడ్డి వంటి ప్రజా నేతల త్యాగాలను సగర్వంగా స్మరించుకుందామని, తమ అక్షరాలతో ప్రజల్లో ఉత్తేజాన్ని నెలకొల్పిన సురవరం ప్రతాపరెడ్డి, ప్రజాకవి కాళోజీ, మగ్దూం మొహియుద్దీన్, దాశరథి కృష్ణమాచార్య, సుద్దాల హనుమంతు, బండి యాదగిరి, షోయబుల్లాఖాన్ వంటి సాహితీ మూర్తులకు ఘనమైన నివాళులర్పిద్దామన్నారు.ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూ ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీ పథకాలను అమలు చేసేల ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 2 రోజుల వ్యవధిలోనే మహాలక్ష్మీ పథకంలో మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా బస్సు ప్రయాణం సాకర్యం కల్పించామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా పథకాన్ని ప్రారంభించామని, రాష్ట్రంలోని పేదలకు గృహవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రభుత్వం గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించిందన్నారు.రైతు సంక్షేమమే ప్రథమ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, ఏకకాలంలో రుణమాఫీ అంశాన్ని ప్రస్తుత ప్రజా ప్రభుత్వం సుసాధ్యం చేసిందని, 2 లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేశామని అన్నారు. మహిళలను ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటు అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని రూపొందించి, వచ్చే 5 సంవత్సరాల కాలంలో దాదాపు లక్ష కోట్ల రుణాలు మహిళలకు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.
ప్రజలందరికి సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం యూనివర్సల్ హెల్త్ కేర్ పాలసీ రూపొందిస్తుందని, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని బలోపేతం చేసి జిల్లాలోని స్థానిక యువతకు ఉపాధి లభించే విధంగా వివిధ కోర్సులలో అవరమైన శిక్షణ అందించేందుకు ఎంపీడీఓ ప్రాంగణంలో ఆధునిక టాస్క్ సెంటర్ ను ఏర్పాటు చేశామన్నారు.అనంతరం ముఖ్య అతిథి రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ మహిళా శిశు సంక్షేమ శాఖ, వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ప్రిన్సిపాల్ జిల్లా,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్, అదనపు కలెక్టర్లు జె.అరుణశ్రీ,శ్యాం ప్రసాద్ లాల్,డీసీపీ ఎం.చేతన,ఆర్డీఓ బి.గంగయ్య,కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్,జిల్లా అధికారులు,ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కరాటే క్రీడకు ప్రత్యేకమైన స్థానం..

**ఆన్ ఇండియా చాంపియన్ షిప్ యందు అల్ఫోర్స్ ప్రతిభ**

**బంగారు,రజత పథకాలు సాధించిన విద్యార్థులు**



కరీంనగర్,జనత న్యూస్: కరాటే క్రీడతో ఆత్మరక్షణతో పాటు ప్రపంచంలో ప్రత్యేకమైన స్థానం ఉన్నదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు ఆల్ ఇండియా చాంపియన్ షిప్ యదు బంగారు, రజత పతకాలు సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిధిగా నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు.క్రీడలలో కరాటే క్రీడకు చాలా విశిష్టత ఉందని ఈ క్రీడలో చాలా విభాగాలు ఉన్నాయని ప్రతి విభాగానికి ప్రత్యేకత ఉంన్నారు. చాలా దేశాలలో కరాటేకు ప్రాముఖ్యత ఇచ్చి జాతీయ క్రీడగా భావిస్తారని తెలిపారు. పాఠశాలలోని విద్యార్థులు కరాటే పట్ల పట్టు సాధింపచేయదానికై నిపుణులైన కరాటే శిక్షకులచే శిక్షణ ఇప్పిస్తున్నామని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో కరాటే క్రీడలో ఎన్నో మార్పులు వస్తున్నాయని ఆ మార్పులనింటిని కూడా విద్యార్థులకు తెలియజేస్తూ అందులో పాల్గొనేలా ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు.ఇటివల కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డా.బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన ఆన్ఇండియా కరాటే చాంపియన్ షిప్ యందు పాఠశాలకు చెందిన యన్.సిద్విక్ కరాటేలోని కుమిటెలో మొదటి స్థానం సాధించి బంగారు పతకం, తోట సాన్వి, కరాటేలోని కటా విభాగంలో ద్వితియ స్థానంతో పాటు రజత పతకం,సాయి తన్వి, వ్యక్తిగత కటా విభాగంలో ద్వితీయ స్థానంతో పాటు రజత పతకం,ఆర్.శివరణ్య సెగహ,వ్యక్తిగత విభాగంలో ద్వితీయ బహుమతి,రజత పతకం,పి.శత్రుమ్న, కరాటేలోని కటా విభాగంలో ద్వితీయ స్థానంతో పాటు రజత పతకం గెలుచుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. విజేతలందరికి పుష్పగుచ్ఛాలను అందజేసి భవిష్యత్లో మరిన్ని విజయాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17న తెలంగాణకు స్వాతంత్రం

***బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి***



కరీంనగర్-జనత న్యూస్ : 1947 ఆగస్టు 15న బ్రిటిష్ పాలన అంతమై భారతదేశం మొత్తం స్వతంత్ర సంబరాలు జరుపుకుంటే, దేశం నడి మధ్యలో ఉన్న హైదరాబాద్ మాత్రం నిజాం పాలనలో ఉందన్నారు బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను నగరంలోని బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పార్టీ కార్యాలయం వద్ద సర్దార్ వల్లభాయ్ పటేల్, భరతమాత చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణకు నిజమైన స్వాతంత్రం సెప్టెంబర్ 17న విచ్చిందని తెలిపారు. అనంతరం ప్రధాని మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని చైతన్యపురి ప్రధాన రహదారి పక్కన చెట్ల మొక్కలను స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి నాటారు. కాగా.. బిజెపి సభ్యత్వ నమోదు కోఆర్డినేటర్లు , జిల్లా, రాష్ట్ర ముఖ్య నేతలతో గంగాడి కృష్ణ రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సభ్యత్వ నమోదుపై దృష్టి సారించాలని, రాష్ట్రంలోనే కరీంనగర్ జిల్లాను నెంబర్ వన్ స్థానంలో నిలపాలన్నారు. ఈ సమావేశంలో మాజీ శాసన సభ్యురాలు బోడిగశోభ, బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్, ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి, బంగారు రాజేంద్రప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి, ఎర్రబెల్లి సంపత్ రావు, దండు కొమురయ్య, పుప్పాల రఘు , జిల్లా అధికార ప్రతినిధులు బొంతల కళ్యాణ్ చంద్ర, ఎడమ సత్యనారాయణ రెడ్డి, సుధాకర్ , కార్పొరేటర్లు బండ సుమ రమణారెడ్డి, పెద్దపల్లి జితేందర్ అసెంబ్లీ కన్వీనర్లు దుబ్బాల శ్రీనివాస్ , గౌతమ్ రెడ్డి, ముత్యాల జగన్ రెడ్డి , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్, శశి, గాయత్రి, శ్రీనివాస్, లక్ష్మణ చారి, నరహరి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు.**

నగరంలోని వావిలాలపల్లిలో టౌన్ వన్ కో-కన్వీనర్ కొమ్మెర రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన వేడుకలు నిర్వహించారు. ముచ్చంతల గంగారెడ్డి జెండా ఆవిష్కరించగా.. సీనియర్ నాయకులు కోతిరెడ్డి గోపాల్ రెడ్డి, దాసరి రాంరెడ్డి, బూత్ అధ్యక్షులు గిన్నె శ్రీనివాస్ , కార్యకర్తలు, బస్తీ వాసులు పాల్గొన్నారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని 195 ,197 బూతులలో మొక్కలు నాటడం నాటి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇలా మాట్లాడితే బడితె పూజే..

### ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ నాయకుడి ఫైర్



కరీంనగర్-జనత న్యూస్ : హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇలానే మాట్లాడితే ఇక బడితె పూజే ఖాయమన్నారు కాంగ్రెస్ నాయకులు ముల్కల ప్రవీణ్. కరీంనగర్ డీసీసీ ఆఫీసులో ఆయన మీడియాతో మాట్లాడారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి కౌశిక్ రెడ్డిది కాదని, సర్పంచ్‌గా పోటీచేయని ఆయనకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చింది కాంగ్రెస్ అని మరువ కూడదని హితవు చెప్పారు. కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవితల మెప్పు పొందడానికి తమ నేత రేవంత్ రెడ్డిని తిడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు లింగంపల్లి బాబు, కుంభాల రాజకుమార్ పాల్గొన్నారు.

## మున్సిపల్ కమీషనర్‌కు కాంగ్రెస్ నాయకుల అభినందనలు



కరీంనగర్-జనత న్యూస్ : కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో తొమ్మిది రోజుల పాటు కొనసాగిన గణేష్ నవరాత్రి ఉత్సవాలల్లో పారిశుధ్య పనులు నిర్వహించిన సిబ్బందిని కృతజ్ఞతలు తెలిపారు కాంగ్రెస్ నాయకులు. ఆయా మండపాల వద్ద ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తూ వ్యర్థాలు పేరుకుపోకుండా అటు భక్తులకు, ఇటు నగరవాసులకు పూర్తి సౌకర్యవంతంగా సేవందించారని 30వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతి గోపి తెలిపారు. ఈ మేరకు

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు..



జగిత్యాల,జనత న్యూస్: జగిత్యాల జిల్లాల్లో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్ కుమార్ ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డితో కలిసి హాజరై జాతీయ పతాకావిష్కరణ చేశారు.అంతకుముందు ప్రభుత్వ విప్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, స్వాతంత్ర్య సమరయోధులకు, అధికార అనధికారులకు ప్రజా పాలనా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.వేడుకల్లో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్,ఎస్పీ అశోక్ కుమార్,అదనపు కలెక్టర్లు పి. రాంబాబు, గౌతమ్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి, స్థానిక ప్రజాప్రతినిధులు,అయా శాఖల జిల్లా అధికారులు,సిబ్బంది, ప్రజలు,విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మానేరు జనత

తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక

18.09.2024
బుధవారం wednesday

సంపుటి (Volume): 09
సంచిక (Issue) : 158

పేజీలు : 8
Pages : 8

వెల: 2

Published from : Rangareddy, Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahbubnagar, Medak, Nizambad,


సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

ఔత్సాహికులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్

## జోరుగా.. హుషారుగా!

నెట్స్‌లో శ్రమించిన టీమిండియా

కోహ్లీ, రోహిత్ సాధన జైస్వాల్‌కు బుమ్రా పరీక్ష



.. వివరాలు 4లో



## ఢిల్లీ తదుపరి సీఎంగా అతిశీ

ఏకగ్రీవంగా ఎన్నిక చేసిన ఆప్

.. వివరాలు 2లో



## మోడీ రాకతో రాజకీయ స్థిరత్వం

దేశంలో అభివృద్ధి పరుగులు

రైలు ప్రమాదాల వెనక కుట్రలు కనిపెడతాం

మోడీ వందరోజుల పాలనపై బుక్‌లెట్ విడుదల

హోంమంత్రి అమిత్ షా వెల్లడి

2



# నియంత పాలనలో మగ్గిన తెలంగాణ

### పదేళ్ల నియంతృత్వ సంకెళ్లు తెంచాం

మాది ఫామ్‌హౌజ్ పాలన కాదు

ప్రజాపాలనోత్సవంలో సిఎం రేవంతరెడ్డి

అమరుల స్థూపం వద్ద నివాళి..

పరేడ్ గ్రౌండ్స్‌లో జెండా ఆవిష్కరణ



జనతా న్యూస్ హైదరాబాద్ : గడిచిన పదేళ్లు నియంత పాలనలో తెలంగాణ మగ్గిపోయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ అస్థిత్వం అంటే.. కుటుంబ పాలన కాదన్న రేవంత్ రెడ్డి, తెలంగాణలో పాలన బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. కాలు కదపకుండా ఇంట్లో సేదదీరడానికి తాను ఫాంహౌస్ సీఎంను కాదు.. పనిచేసే

మిగతా 2 లో

# పటేల్ కృషితోనే తెలంగాణకు విమోచనం

ఆపరేషన్ పోలోతో విముక్తి కల్పించిన ఉక్కు మనిషి

విమోచనోత్సవాలపై ఇంతకాలం రాజకీయం

పరేడ్ గ్రౌండ్‌లో జెండా ఆవిష్కరించిన కిషన్ రెడ్డి



నియంతృత్వ నిజాం నుంచి ప్రజలకు విమోచన లభించిన రోజు ఇది అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. పరేడ్ గ్రౌండ్‌లో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పరేడ్ మైదానంలో జాతీయ జెండాను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆవిష్కరించారు. అమరజవాన్ల స్తూపం, సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వద్ద కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు. నిజాంపై వేల మంది ప్రజలు విరోచితంగా పోరాటం చేశారని కొనియాడారు.

జనతా న్యూస్: ప్రజల బలిదానాలు, త్యాగాల తరువాత తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. రజకార్ల మెడలు వంచడంలో దివంగత మాజీ ఉప ప్రధాని వల్లభాయ్ పటేల్‌ది సాహసోపేత పాత్ర అని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. రజాకార్ల వారసత్వ పార్టీకి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు కొమ్ముకాస్తున్నాయని

మిగతా 3 లో

# ప్రపంచంతో పోటీపడేలా రాష్ట్రాభివృద్ధి..

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

అర్హులైన రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ

సన్న వడ్లకి రూ.500 బోనస్,పంటల బీమా పథకం, రైతు సంక్షేమం కార్యక్రమాల అమలు

జాబ్ క్యాలెండర్‌తో ప్రభుత్వ నియామకాలు పారదర్శకంగా భర్తీ

మున్నెరు వరద బాధితులను సంపూర్ణంగా ఆదుకుంటాం

విద్యా, వైద్యం, వ్యవసాయం, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన, సాగునీటి రంగం, పారిశ్రామిక అభివృద్ధి, అడ్వాన్స్ టెక్నాలజీ వినియోగం వంటి ప్రాధాన్యత రంగాలలో ప్రపంచంతో పోటీపడేల తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజా ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మంగళవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకలలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు హాజరై గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకం ఆవిష్కరించారు.



ఖమ్మం,జనత న్యూస్: ప్రజలనుద్దేశించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి తన సందేశాన్ని అందజేశారు.సాహిత్య ఉద్యమంలో తెలంగాణ ప్రాంతం రాజుల పాలన నుంచి విముక్తికి ఉద్యమంలో ఖమ్మం జిల్లా కీలకపాత్ర పోషించిందన్నారు.సాహిత్యం,సాంస్కృతిక ఉద్యమానికి బీజాలు వేసిన,ఆది శ్రీకృష్ణ దేవరాయ స్ఫూర్తితో వచ్చిన గ్రంథాలయ

మిగతా 2 లో



# బాలాపూర్ లడ్డూ మరో రికార్డు

అత్యధికంగా 30లక్షల ఒకవేయికి వేలం

పోటీపడి దక్కించుకున్న బిజెపి నేత కొలను

లడ్డూను మోడీకి అంకితమిస్తున్నట్లు ప్రకటన

జనతా న్యూస్: బాలాపూర్ గణపతి లడ్డూ మరోసారి రికార్డు ధర పలికింది. ప్రతి సంవత్సరం కొత్త రికార్డులు సృష్టించుకొని బాలాపూర్ గణేళిష్ లడ్డూ పైపైకి వెళ్తోంది. ఈసారి కూడా

మిగతా 2 లో

# ఢిల్లీ పెద్దల మెప్పుకోసమే రాజీవ్ విగ్రహావిష్కరణ

చేతనైతే ఇచ్చిన హామీలు అమలు చేయండి

రైతుబంధు వెంటనే ఇచ్చి నిజాయితీ చూపండి

తెలంగాణ భవన్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ

తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన కెటిఆర్



.. వివరాలు 2లో



# కన్నుల పండువగా గణేశుడి నిమజ్జనం

### గంగమ్మ ఒడిలో సేదతీరిన మహాగణపతి

భక్తుల కోలాహలంతో సందడిగా సాగరతీరం

భారీగా తరలివచ్చి నిమజ్జనాన్ని వీక్షించిన జనం

పోలీసుల ప్రత్యేక చర్యలతో సమయానికే నిమజ్జనోత్సవం



జనతా న్యూస్: కోలాటాలు..భజనలు.. తీన్మార్ స్టెప్పులు.. భాజాభజంత్రీలు...గణపతి బొప్పా మోరియా అంటూ భక్తుల నినాదాల మధ్యగణెశిశ్ నిమజ్జనం సందడిగా సాగింది. హుస్సేన్ సాగర్ పరిసరాలు పులకించాయి. ప్రజలు తండోపతండాలుగా తరలి వచ్చి వేడుకలను ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ క్రమంలో అనుకున్న సమయానికే ఖైరతాబాద్ మహా గణెశుడి విగ్రహ నిమజ్జనం అంగరంగా వైభవంగా జరిగింది. జయజయధ్వానాల మధ్య అంతిమ పూజలు అందుకున్న ఖైరతాబాద్

మిగతా 2 లో

## కన్నుల పండువగా గణేశుడి నిమజ్జనం

మొదటి పేజీ తరువాయి

మహా గణనాథుడు గంగమ్మ ఒడికి చేరాడు. ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం మంగళవారం ఒంటిగంటన్నరకు పూర్తయ్యింది. ట్యాంకుబండ్‌పై నాలుగో నెంబర్ క్రేన్ ద్వారా బడా గణపతిని హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేశారు. ఖైరతాబాద్ మహా గణపతి కోసం హైదరాబాద్ నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. హుస్సేన్ సాగర్ పరిసర ప్రాంతాలు గణపతి బప్పా మోరియా నినాదాలతో హోరెత్తాయి. మహాగణపతి నిమజ్జనాన్ని చూసి భక్తులు పులకించిపోయారు.

## ఢిల్లీ తదుపరి సీఎంగా అతిశి

న్యూఢిల్లీ,సెప్టెంబర్17 : దిల్లీ ముఖ్యమంత్రి పదవికి కేజ్రీవాల్ రాజీనామా చేయడంతో..ఆయన స్థానంలో అతిషీని తదుపరి సిఎంగా ఆప్ నేతలు ఎన్నుకున్నారు. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తానని అరవింద్ కేజీవ్రాల్ ప్రకటించిన నేపథ్యంలో తర్వాత సిఎంగా ఎవరు బాధ్యతలు తీసుకుంటారనే ఉత్కంఠకు తెరపడింది. రాష్ట్ర మంత్రి అతిషిని ఢిల్లీ కొత్త సిఎంగా కేజీవ్రాల్ ప్రకటించారు. సిఎంగా ఆతిషి బాధ్యతలు చేపడతారని ఆయన వెల్లడించారు. సిఎంగా ఎవరిని నియమించాలని పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులతో కేజీవ్రాల్ చర్చించారు. అనంతరం శాసనసభా పక్ష సమావేశంలో మంత్రి అతిషి పేరును ప్రతిపాదించారు కేజీవ్రాల్.ఈ ప్రతిపాదనకు శాసనసభాపక్షం ఆమోదం తెలిపింది.ఇక, మంగళవారం సాయంత్రం కేజీవ్రాల్ సిఎం పదవికి రాజీనామా చేయనున్నట్లు తెలుస్తోంది. సాయంత్రం లెఫ్ట్ నెంట్ గవర్నర్ ను కలిసి తన రాజీనామా పత్రాన్ని గవర్నర్ కు అందజేయనున్నారు.

## మోడీ రాకతో రాజకీయ స్థిరత్వం

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 17 : ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కారు ఏర్పడి వంద రోజులు దాటిన నేపథ్యంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మాట్లాడుతూ..మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కారు దేశంలో రాజకీయ స్థిరత్వాన్ని తీసుకువచ్చిందన్నారు. అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని, ప్రజలు వాటికి సాక్ష్యాలుగా నిలిచినట్లు ఆయన పేర్కొన్నారు. అమిత్ షాతో పాటు మంత్రులు అశ్వినీ వైష్ణవ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 100 రోజుల పాలనలో సాధించిన ప్రగతిపై రూపొందించిన ఓ బుక్‌లెట్‌ను అమిత్ షా ఆవిష్కరించారు. పదేళ్ల అభివృద్ధి, భద్రత, సంక్షేమం తర్వాత ప్రజలు మూడవ సారి బీజేపీ మిత్ర కూటమిని మరోసారి ఆశీర్వదించారని ఆయన పేర్కొన్నారు. గడిచిన 60 ఏళ్లలో ఇలా జరగడం ఇదే మొదటిసారి అని పేర్కొన్నారు. ఇది దేశంలో రాజకీయ స్థిరత్వాన్ని తీసుకువచ్చిందని, పాలసీలను సమర్థవంతంగా అమలు చేశామన్నారు. ప్రధాని మోదీ తీసుకువచ్చిన కొత్త విద్యా విధానంలో.. ప్రాచీన, ఆధునిక విద్యా వ్యవస్థలు ఉన్నట్లు తెలిపారు. ఆ విద్యా వ్యవస్థ ప్రాంతీయ భాషలను గౌరవిస్తుందని హోంమంత్రి తెలిపారు. వంద రోజుల పాలన సమయంలో.. సుమారు మూడు లక్షల కోట్ల ప్రాజెక్టులను ప్రకటించినట్లు ఆయన వెల్లడించారు. గత పదేళ్లలో ఇండ్లు, టాయిలెట్లు, గ్యాస్ కనెక్షన్లు, త్రాగునీరు, విద్యుత్తు, ఉచిత ఆహార ధాన్యాలు, ఆరోగ్యం అందించినట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల వరకు దేశంలో ఇండ్లు లేని వారు ఉండకూడదన్న లక్ష్యంతో పనిచేయనున్నట్లు అమిత్ షా తెలిపారు.

## బాలాపూర్ లడ్డూ మరో రికార్డు

మొదటి పేజీ తరువాయి

అందరి అంచనాలకు తగ్గట్టుగానే పోటాపోటీగా వేలం సాగింది. కొత్తగా తీసుకొచ్చిన రూల్ ప్రకారం ముందుగా గతేడాది లడ్డూ అమ్ముడుపోయిన ధర డబ్బులు డిపాజిట్ చేస్తేనే ఈసారి వేలంలో పాల్గొనే అవకాశం ఇచ్చారు. అందుకే చాలా తక్కువ మంది ఈ డబ్బులు డిపాజిట్ చేసి వేలంలో పాల్గొన్నారు. గతేడాది 27 లక్షలకు లడ్డూ వేలంలో అమ్ముడుపోయింది. దీంతో ఆ 27 లక్షలు డిపాజిట్ చేసిన కొద్ది మంది మాత్రమే ఈ వేలంలో పాల్గొన్నారు. గతేడాది ఆక్షన్‌లో పాల్గొన్న దయానందరెడ్డి కూడా ఈసారి 27 లక్షలు చెల్లించి వేలంలో పాల్గొన్నారు. పోటీలో ఉన్నది తక్కువ మంది అయినప్పటికీ పోటీ మాత్రం ఏమాత్రం తగ్గలేదు. పోటీలో ఉన్న కొద్దిమంది లడ్డూ కోసం హోరాహోరీగా తలపడ్డారు. చివరకు 30 లక్షల ఒక వెయ్యి రూపాయలకు కొలను శంకర్‌రెడ్డి లడ్డూను సొంతం చేసుకున్నారు. గతేడాది ఈ లడ్డూను 27 లక్షల రూపాయలకు ఈయన దక్కించుకున్నారు. ఇసారి కూడా 27 లక్షలు డిపాజిట్ చేసి వేలంలో పోటీ పడి మరీ భారీ ధర చెల్లించి లడ్డూను ఇంటికి తీసుకెళ్లారు. గతేడాది లడ్డూ దక్కించుకున్న తర్వాత బాగా కలిసి వచ్చిందని అందుకే ఈసారి పోటీ పడి మరీ సొంత చేసుకున్నట్టు చెప్పుకొచ్చారు. బాలాపూర్ గణెళిశ్ లడ్డూ వేలంపాటలో ఈసారి రికార్డు స్థాయి ధర పలికింది. 30లక్షల 1000 రూపాయలకు కొలను శంకర్‌రెడ్డి దక్కించుకున్నారు. గత ఏడాది లడ్డూ రూ.27 లక్షలు పలికింది. స్థానికేతరుడైన దాసరి దయానంద్‌రెడ్డి లడ్డూను దక్కించుకున్నారు. వేలంపాట అనంతరం ఉదయం 11 గంటలకు బాలాపూర్ గణెళిశుడి శోభాయాత్ర ప్రారంభం అయ్యింది. లడ్డూను దక్కించుకున్న అనంతరం కొలను శంకర్‌రెడ్డి మాట్లాడారు. బాలాపూర్ లడ్డూ మా కుటుంబానికి దక్కడం ఇది తొమ్మిదో సారి. ఈ లడ్డూను ప్రధాని మోదీకి అంకితం చేస్తున్నానని పేర్కొన్నారు. 1994 నుంచి బాలాపూర్‌లో లడ్డూ వేలం పాట కొనసాగుతోంది. మొదట రూ.450తో ప్రారంభం కాగా.. 2016లో రూ.14.65 లక్షలు, 2017లో రూ.15.60లక్షలు, 2018లో రూ.16.60 లక్షలు, 2019లో 17.60 లక్షలు, 2021లో రూ.18.90 లక్షలు, 2022లో రూ.24.60 లక్షలు పలికింది. 2020లో కరోనా కారణంగా వేలం పాట రద్దు చేశారు. బాలాపూర్ ముఖ్య కూడలిలోని బొడ్రాయి వద్ద వేలం పాట నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

## ఢిల్లీ పెద్దల మెప్పుకోసమే రాజీవ్ విగ్రహావిష్కరణ

హైదరాబాద్,సెప్టెంబర్ 17 : ఢిల్లీ పెద్దల మెప్పు కోసమే సచివాలయం ఎదుట దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని స్థాపించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. మంగళవారం నాడు తెలంగాణ భవన్‌లో జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను మాజీ మంత్రి ఆవిష్కరించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. గతంలో సోనియాగాంధీని బలిదేవత అని, రాహుల్ గాంధీని ముద్దపప్పు అని తిట్టారని.. ఇప్పుడు వాటిని కవర్ చేసుకోవడానికి రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజీవ్ గాంధీ కంప్యూటర్ కనిపెట్టాడని రేవంత్ రెడ్డి చెప్తున్నారని... కంప్యూటర్ కనిపెట్టిన ఛార్లెస్ బాబేజ్ ఆత్మ ఎక్కడున్నా బాధపడుతుందంటూ ఎద్దేవా చేశారు. మీకు చేతనైతే హామీలు అమలు చేయండి.. 420 అడ్డగోలు హామీలు అమలు చేయండి. చేతనైతే రైతుబంధు ఇవ్వండి వానాకాలంకు 14 రోజులే మిగిలింది. చేతనైతే కరెంటు సరిగా ఇవ్వండి. చేతనైతే పింఛన్లు, మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి. రేవంత్ రెడ్డి చేతనైతే మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చండి అంటూ హితవుపలికారు. పోలీస్ బండ్లల్లో డీజిల్ పోయడానికి నిధులు ఇవ్వడంలేదని విమర్శించారు. రామగుండంలో రూ.2 కోట్లు డీజిల్ బిల్లులు పెండింగ్ ఉన్నాయన్నారు. అక్కడ బంకు వాళు పోలీస్ బండ్లకు డీజిల్ పోయడం లేదని తెలిపారు. ఇంకో 14 రోజుల్లో వర్షాకాలం ముగుస్తుందని.. ఇప్పటికీ రైతు భరోసా ఇవ్వలేదని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే పెన్షన్ రూ.4000 అన్నారు అది లేదని.. మహిళలకు రూ. 2500 అన్నారని.. చేతనైతే అది ఇవ్వండి అంటూ వ్యాఖ్యలు చేశారు. సంవత్సరంలో 2 లక్షల ఉద్యోగాలు అని రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి అన్నారని... 9 నెలలు అయిపోయిందని ఉద్యోగాల ప్రస్తావన లేదని... చేతనైతే ఇవ్వని చేసి చుపెట్టాలన్నారు. ఈ రాష్ట్రంలో ఇంతవరకు పాలన అనేది లేదని..కానీ రేవంత్ రెడ్డి ఇవాళ ప్రజపాలన దినోత్సవం జరుపుతున్నారని మాజీ మంత్రి మండిపడ్డారు. గురుకులాల్లో విద్యార్థులు విష ఆహారం తిని అవస్థలు పడుతున్నారని తెలిపారు. గురుకుల విద్యార్థినులపై అఘాయిత్యాలు జరుగుతున్నాయన్నారు. గురుకుల టీచర్లను 2500 మందిని తీసీ పక్కన పెట్టారన్నారు. రాష్ట్రంలో పారిశుధ్యం పడకేసిందని.. ఎక్కడ చూసినా చికెన్ గున్యాలు, డెంగ్యూలు, విష జ్వరాలు ప్రబలుతున్నాయన్నారు. ప్లలెల్లో ప్రజలు దోమల బారిన పడుతున్న పిచికారి లేదన్నారు. హోంగార్డులకి జీతాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో హెల్త్ ఎమ్జర్గ÷న్సీ పెట్టే విధంగా పరిస్థితి ఉందన్నారు. ఏ ఇంట్లో చూసినా పిల్లలు జ్వరాల బారిన పడి బాధపడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఎన్ని సమస్యలు ఉంటే ఇవన్నీ పట్టించుకోకుండా కేవలం కేసీఆర్‌ను బీఆర్ఎస్ నాయకులను తిట్టడమే రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నారని కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మరోవైపు సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్త నిరసనలకు కేటీఆర్ పిలునిచ్చిన విషయం తెలిసిందే.

# నియంత పాలనలో మగ్గిన తెలంగాణ

మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రిని అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఐక్యత, సమైక్యతను దెబ్బతీసేందుకు కొంతమంది ప్రయత్నం చేస్తున్నారని విరుచుకుపడ్డారు. లోతైన ఆలోచన చేసి సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా జరపాలని నిర్వహించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందులో రాజకీయం లేదని, ఇందులో రాజకీయ ప్రయోజన కోణంలో సెప్టెంబర్ 17ను చూడటం అవివేకమవుతుందని తెలిపారు. ఇక తన ఢిల్లీ పర్యటనపై విమర్శలు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. తన స్వార్థం కోసమో, వ్యక్తిగత పనుల కోసమో ఢిల్లీ వెళ్లడం లేదని తెలిపారు. తెలంగాణ హక్కుల సాధన కోసం ఎన్నిసార్లయినా ఢిల్లీ వెళ్తానని రేవంత్ ప్రకటించారు. ఢిల్లీ భారతదేశంలోనే ఉందని, మరో దేశంలో లేదన్నారు. కేంద్రం నుంచి రావలసిన ప్రతి పైసా తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తూనే ఉంటానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన ప్రజాపాలనదిన వేడుకల్లో సీఎం రేవంత్ పాల్గొన్నారు. అక్షరవీరులు ఒకవైపు, సాయుధ యోధులు మరో వైపు సాగించిన పోరాటంలో 76 ఏళ్ల క్రితం హైదరాబాద్ రాజ్యం స్వేచ్ఛ పొందిందని సీఎం రేవంత్ గుర్తు చేసుకున్నారు. ఒక ప్రాంతానికో.. ఒక కులానికో, ఒక మతానికో వ్యతిరేకంగా జరిగిన పోరాటం కాదన్న సీఎం.. సెప్టెంబర్ 17 ను కొంతమంది వివాదాస్పదం చేస్తున్నారన్నారు. లేక్‌సిటీగా ఉన్న హైదరాబాద్ ఫ్లడ్ సిటీగా దిగజారడానికి గత పాలకుల నిర్లక్ష్యమే కారణమని సీఎం రేవంత్ ఆరోపించారు. కేరళలాంటి దుస్థితి హైదరాబాద్‌కు రాకుండా చూసేందుకు హైడ్రా ఏర్పాటు చేశామని ప్రకటించారు. హైడ్రా ఒక పవిత్ర కార్యమని, ఇందులో



ఎటువంటి స్వార్థమూ లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్ భవిష్యత్‌కు హైడ్రా గ్యారెంటీ ఇస్తుందని, ఇది తన భరోసా అని సీఎం రేవంత్ వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 'ప్రజాపాలన' దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహిస్తున్నారు. తొలుత సీఎం రేవంత్ రెడ్డి గన్ పార్క్ వద్ద అమరవీ-రులకు నివాళులు అర్పించారు. అనంతరం పబ్లిక్ గార్డెన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఆ తర్వాత 'ఓ నిజాము పిశాచమా... కానరాడు నిన్నుబోలిన రాజు మాకెన్నడేని..' అన్న దాశరథీ కవితతో తన ప్రసంగం ప్రారంభించారు. తెలంగాణ అంటేనే త్యాగం, బలిదానం అని.. రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు పోరాడారని అన్నారు. '4 కోట్ల తెలంగాణ ప్రజలకు ప్రజాపాలన దినోత్సవం శుభాకాంక్షలు. నిజాం నిరంకుశ రాజును, ఆనాటి రాచరిక వ్యవస్థను మట్టి కరిపించి తెలంగాణ బానిస సంకెళ్లు తెంచిన చారిత్రాత్మక ఘట్టం 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ గడ్డపై ఆవిష్కృతమైంది.

ఇది ప్రాంతానికో, ఒక కులానికో, ఒక మతానికో వ్యతిరేకంగా జరిగిన పోరాటం కాదు. ఒక జాతి తన స్వేచ్ఛ కోసం, ఆత్మగౌరవం కోసం రాచరిక పోకడపై చేసిన తిరుగుబాటు. నాటి సాయుధ పోరాటంలో ఎందరో ప్రాణ త్యాగాలు చేశారు. ఆనాటి పోరాటంలో ప్రాణాలు వదిలిన అమరవీరులకు ఈ సందర్భంగా ఘన నివాళి.' అని సీఎం పేర్కొన్నారు.

# ప్రపంచంతో పోటీపడేలా రాష్ట్రాభివృద్ధి..

మొదటి పేజీ తరువాయి



ఉద్యమం, మూడవ ఆంధ్ర మహాసభలు ఖమ్మం, మధిర ప్రాంతాలలో జరిగాయని, అల్లీ నగర్ ప్రాంతానికి చెందిన మహనీయుడు ఒట్టి కొండ రామా కోటయ్య బాల్యం నుంచి నాటి జాతీయ ఉద్యమాల స్ఫూర్తితో ప్రజా పోరాటంలో పాల్గొన్నారని తెలిపారు.ముదిగొండ, గోకినేపల్లి,వెంకటాయపాలెం, మధిర,తెల్దారుపల్లి, ఎర్రుపాలెం, రావినూతల,గోవిందాపురం ప్రాంతాలు నిత్య పోరాట క్షేత్రాలుగా ఉన్నాయని, బొమ్మ కంటి సత్యనారాయణ,రావెల్ల సత్యం,రావెల్ల వెంకటరామారావు లాంటి ఎందరో మహనీయులు సాయుధ పోరాటంలో భాగమయ్యారన్నారు. తెలంగాణ ఏర్పాటు చారిత్రక అనివార్యంగా మేధావులు భావించారని, తెలంగాణ సాహిత్య ఉద్యమానికి డాక్టర్ సి.నారాయణరెడ్డి,దాశరధి కృష్ణమాచారి వంటి ఎందరో రచయితలు తెలంగాణ రచయితల సంఘం ఏర్పాటు చేసి పట్టణాలు, గ్రామాలలో పర్యటించిన నాలుగు సంవత్సరాల పాటు ఉద్యమ స్ఫూర్తి రగిలించారన్నారు.తెలంగాణ సాయుధ పోరాటంలో జరిగిన విరోచిత పోరాటాల ఫలితంగా మన ప్రాంతం రాజుల పాలన నుండి ప్రజాస్వామ్య భారతదేశంలో 1948 సెప్టెంబర్ 17న విలీనం కావడం జరిగిందని, దీనిని ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకోవాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల నుంచే అమలు చేయడం ప్రారంభించిందన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గ్యారంటీ పథకాల అమలుకు ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఆడబిడ్డలకు తొలి ప్రాధాన్యత కల్పిస్తూ ప్రారంభించిన మహాలక్ష్మి పథకం క్రింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం, మన జిల్లాలో ఇప్పటి వరకు కోటి 79 లక్షలకు పైగా జీరో టికెట్లను మహిళలకు జారీ చేశామని, దీని ద్వారా మహిళలు దాదాపు 84 కోట్ల 32 లక్షల రూపాయలు ఆదా చేయడం జరిగిందని తెలిపారు.రూ.500 గ్యాస్ సిలిండర్ సరఫరా పథకంలో జిల్లాలో 3 లక్షల 94 వేల 753 మంది వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లను సబ్సిడీపై సరఫరా చేసి సంబంధిత లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో 11 కోట్ల 19 లక్షల సబ్సిడీ సొమ్ము జమ చేశామన్నారు.గృహజ్యోతి పథకంతో పేదల ఇంటిలో వెలుగు నింపామని, గృహ జ్యోతి ద్వారా మన జిల్లాలో ఇప్పటి వరకు 2 లక్షల 57 వేల 995 వినియోగదారులకు ప్రతి నెలా జీరో బిల్లులు జారీ చేస్తూ విద్యుత్ పంపిణీ సంస్థలకు ప్రభుత్వం 49 కోట్ల 97 లక్షల సబ్సిడీ చెల్లించామని తెలిపారు.నిరుపేదలు సైతం కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లి ఖరీదైన వైద్యం పొందాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షల పెంచిందని, ఖమ్మం జిల్లాలో మొత్తం 10 వేల 876 మంది పేదలు ఆరోగ్యశ్రీని వినియోగించుకుని చికిత్స పొందారని, ఇందుకుగాను ప్రభుత్వం 22 కోట్ల 90 లక్షలు ఖర్చు చేసిందని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున ఈ ఆర్థిక సంవత్సరంలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నాం. రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రూపాయల వరకు రుణాలను మాఫీ చేశామని, జిల్లాలోని 1,15,180 మంది రైతుల రుణ ఖాతాలకు సంబంధించి 766 కోట్ల 66 లక్షల పైగా రుణమాఫీ చేశామని అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రైతు భరోసా పథకాన్ని అర్హులైన రైతులకు వర్తింపజేసేల ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.భూమి లేని రైతు కూలీల కుటుంబాలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం ఈ సంవత్సరం నుంచే ప్రారంభిస్తామని తెలిపారు. సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ చెల్లించాలని నిర్ణయించిందని, పంటల బీమా పథకాన్ని ఈ సంవత్సరం నుంచి వర్తింపజేసే దిశగా, రైతు చెల్లించాల్సిన ప్రీమియంను ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు.సీతారామ ఎత్తిపోతల పథకం క్రింద జిల్లాలో ఆయకట్టుకు సాగునీరు అందించే దిశగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, రాష్ట్రంలో అన్ని రంగాల వారికి నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేస్తున్నామని, 2030 నాటికి విద్యుత్ డిమాండ్ ను అంచనా వేస్తూ ఉత్పత్తి పెరిగే దిశగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద గ్రామాలలోని రైతులకు పూర్తిస్థాయిలో సోలార్ పంప్ సెట్లు ఏర్పాటు చేస్తామని, దీని ద్వారా రైతులకు అదనపు ఆదాయం సమకూరుతుందన్నారు. ప్రభుత్వంలోని ఖాళీలను భర్తీ చేసేందుకు జాబ్ క్యాలెండర్ ప్రకటించామని, జాబ్ క్యాలెండర్ ద్వారా ప్రభుత్వ నియామకాలు పారదర్శకంగా భర్తీ చేస్తున్నామని, ప్రైవేటులో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించేందుకు వారి నైపుణ్యాలు పెంపొందించే దిశగా స్కిల్ యూనివర్సిటీ తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 63 ఐటీఐ కేంద్రాలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేస్తున్నామని తెలిపారు.పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులకు అందజేసేందుకు నైపుణ్య కేంద్రాలలో పారిశ్రామికవేత్తలను భాగస్వామ్యం చేశామని, క్యాంపస్ దశలోనే విద్యార్థులకు ఉద్యోగం లభించేలా చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు.విద్యా వ్యవస్థను ప్రోత్సహించే దిశగా విద్యా కమిషన్ ను ప్రభుత్వం నియమించిందని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించామని, అంగన్వాడి కేంద్రాలను ప్రీ ప్రైమరీ స్కూల్లో మార్చుతున్నామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 25 ఎకరాల స్థలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, జనరల్ విద్యార్థుల కోసం సమీకృత మోడల్ స్కూల్స్ నిర్మించబోతున్నామని..ప్రస్తుత సంవత్సరం 120 కోట్లు పైగా ఖర్చు చేసి దాదాపు 50 నుంచి 60 సమీకృత మోడల్ స్కూల్స్ ప్రారంభించడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పటిష్టంగా శాంతిభద్రతలు నిర్వాహణకు చర్యలు తీసుకుంటున్నామని, డ్రగ్స్ వాడకంపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తున్నామన్నారు.దశాబ్ద కాలంలో ఎన్నడూ లేని విధంగా కురిసిన కుండపోత వర్షాల కారణంగా ఖమ్మంలో మున్నెరు నదీ 40 అడుగులకు పైగా ఉధృతంగా ప్రవహించి వరదలతో ముంచేత్తిందని, వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల ప్రాణాలు కాపాడుతూ సహాయక చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేయడంలో జిల్లా యంత్రాంగం, అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో పని చేశారని ఉప ముఖ్యమంత్రి ప్రశంసించారు. వరదల వల్ల ఇల్లు దెబ్బ తిన్న 15 వేల 96 కుటుంబాలకు 16 వేల 500 రూపాయల చొప్పున పంపిణీ చేశామని, పంట నష్టం జరిగిన ప్రతి ఎకరాకు పదివేల రూపాయల పరిహారం, ఆస్తి, పశు నష్టం జరిగిన వాటికి పరిహారాన్ని అందజేస్తామని తెలిపారు.అనంతరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లాకు చెందిన స్వాతంత్ర్య సమరయోధులను ఘనంగా సన్మానించారు.జిల్లా పౌర సరఫరాల శాఖ,వ్యవసాయ,రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ,ఎన్పీడీసీఎల్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్ లను సందర్శించారు.ఈ సందర్భంగా మహాలక్ష్మి గ్యాస్ సిలెండర్ లబ్ధిదారులకు అలాట్మెంట్ కాపీలను అందజేశారు మెప్మా ,ద్వాక్రా మహిళలు కూర్చున్న చోటికి వెళ్లిన ఉప ముఖ్యమంత్రి ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని వినియోగించుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని సూచించారు. రూరల్ ప్రాంతాల్లో మహిళా సంఘాలు తయారు చేసిన పరికరాలను పట్టణ ప్రాంతాల్లోని మహిళా సంఘాలు మార్కెటింగ్ చేయాలని, కొత్త, కొత్త వినూత్న ఆలోచనలతో ఆదాయం పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,పోలీస్ కమిషనర్ సునీల్ దత్,అదనపు కలెక్టర్లు డా.పి.శ్రీజ, డి. మధుసూదన్ నాయక్,శిక్షణ సహాయ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ఠ,జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జెడ్పి సీఈఓ దీక్షా రైనా,డీఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని గ్రామాలకు ఫైబర్ నెట్‌వర్క్

**ఇంటర్నెట్‌తో పాటు కేబుల్ కనెక్షన్**

**మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి**



కరీంనగర్,సెప్టెంబర్ 17 : కేంద్ర ప్రభుత్వ సహకారంతో త్వరలో రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు ఫైబర్ నెట్‌వర్క్ అందుబాటులోకి తెచ్చి ఇంటర్నెట్ కనెక్షన్ల సదుపాయం కల్పిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం కరీంనగర్‌లో ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న అనంతరం స్థానిక ఆర్అండ్‌బీ గెస్టు హౌస్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు ఫైబర్ నెట్‌వర్క్‌ని విస్తరించి 20 ఎంబీ ఇంటర్‌నెట్ కనెక్టివిటీ సదుపాయాన్ని అందించాలని ఐటీ శాఖ కృషి చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సూచన మేరకు రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లా సంగుపేట, నారాయణపేట జిల్లా మద్దూరు, పెద్దపల్లి జిల్లా అడవి శ్రీరాంపూర్ గ్రామాలను పైలెట్‌గా ఎంపిక చేసుకున్నామని, ఈ గ్రామాల్లో పూర్తి స్థాయిలో నెట్‌వర్క్ విస్తరిస్తున్నామని చెప్పారు. ఈ పైలెట్ గ్రామాల్లో ప్రధానంగా కేబుల్ టీవీ సర్వీస్, కేబుల్ వర్చువల్ డెస్క్‌టాప్ కనెక్టివిటీ, 20 ఎంబీ అన్‌లిమిటెట్ ఇంటర్‌నెట్ కనెక్టివిటీ, టెలిఫోన్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. అదనంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఈ మూడు గ్రామాల్లో 360 డిగ్రీస్‌లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను ఉపయోగించి సీసీ కెమెరాలు అమర్చుతున్నామన్నారురెండు నెలల్లో పైలెట్ ప్రాజెక్టు పూర్తి చేసి అక్కడ ఎదురయ్యే మంచి చెడులను, సాంకేతిక పరమైన లోపాలను గుర్తించి, ఇంకా ఎలాంటి సదు- పాయాలు కల్పిస్తే బాగుంటుందా అనే విషయాలను పరిశీలిస్తున్నామన్నారు.

# రెండో రాజధానిగా వరంగల్ అభివృద్ధి

**ప్రజాపాలన జెండా ఆవిష్కరణలో మంత్రి పొంగులేటి**

వరంగల్,సెప్టెంబర్17 : కాకతీయులు పాలించిన గొప్ప చరిత్ర ఉన్న వరంగల్ నగరాన్ని తెలంగాణకు రెండవ రాజధానిగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో కార్యాచరణ రూపొందిస్తున్నామని ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా వరంగల్ లో మంత్రి పొంగులేటి జెండా ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చారిత్రాత్మక వరంగల్ నగర అభివృద్ధిపై మా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని.. వరంగల్ నగరాన్ని హైదరాబాద్ కు ధీటుగా అభివృద్ధి చేయబోతున్నామన్నారు. తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17వ తేదీకి ఒక ప్రత్యేకత ఉందన్న మంత్రి... హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో విలీనమైన సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం గా నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ప్రజాపాలనా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయన్నారు. ఎందరో మహానుభావుల త్యాగాలు పోరాటాల ఫలితంగా ఈ విజయం సాధించుకున్నామంటూ..ఆ త్యాగధనులందరికీ నివాళులర్పించారు. వరంగల్ నగరం వరద ముంపునకు గురికాకుండా వరద నీరు సాఫీగా వెళ్లడానికి నాళాలను నిర్మిస్తున్నామన్నారు. జిల్లాలో నిరాధారణకు గురైన చారిత్రాత్మక కాకతీయ కాలంనాటి గుడులను పునరుద్ధరించి ధూప దీప నైవేద్యాలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.గత ప్రభుత్వం వరంగల్ లో నిర్మించ తలపెట్టిన కాళోజీ కళా క్షేత్రానికి శంకుస్థాపన చేసి గాలికి వదిలేసింది. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కళాక్షేత్రం పనులను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేశామని మంత్రి పొంగులేటి తెలిపారు. వరంగల్ లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మంత్రి కొండా సురేఖతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. వరంగల్ బస్ స్టాండ్ , ఏస్ ఎన్ ఎం.జంక్షన్ లో బల్దియా స్మార్ట్ సిటీ నిధులు రూ.60 లక్షల వ్యయం తో నిర్మించిన జంక్షన్ అభివృద్ధి పనులను న మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కొండా సురేఖ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య , నగర మేయర్ గుండు సుధారాణి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వర్దన్న పేట ఎమ్మెల్యే కే. ఆర్ నాగరాజు జిల్లా కలెక్టర్ డా సత్య శారద, కమిషనర్ డా అశ్విని తానాజీ వాకడే పలువురు పాల్గొన్నారు.

# సుప్రీం బుల్‌డోజర్ ఆదేశాలు హైడ్రాకు వర్తించవు

**స్పష్టం చేసిన కమిషనర్ రంగనాథ్**

హైదరాబాద్,సెప్టెంబర్ 17 : బుల్డోజర్ న్యాయాన్ని ఆపాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. ఆ ఆదేశాలు హైడ్రాకు వర్తించవని తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలోని నేరస్థులు, నిందితుల ఆస్తుల కూల్చివేతలకు మాత్రమే సుప్రీం ఆదేశాలు వర్తిస్తాయన్నారు. చెరువులు, నాలాలు, ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించి నిర్మించిన వాటిని మాత్రమే హైడ్రా కూల్చివేస్తుందని స్పష్టం చేశారు. నేరస్థులు, నిందితులకు సంబంధించిన ఎలాంటి ఆస్తుల జోలికి హైడ్రా వెళ్లడం లేదని రంగనాథ్ పేర్కొన్నారు. బహిరంగ స్థలాలు, రైల్వే ఆస్తులు, నీటి వనరుల ఆక్రమణల తొలగింపులో తమ ఆదేశాలు వర్తించవన్న సుప్రీంకోర్టు ఆదేశాలను రంగనాథ్ గుర్తుచేశారు. హైడ్రా కూల్చివేతలపై ఇటీవల పలువురు న్యాయస్థానాలను ఆశ్రయించారు. హైడ్రా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా కూల్చివేతలు చేస్తుందని, న్యాయం చేయాలంటూ కోర్టును ఆశ్రయించడం చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో తాజాగా సుప్రీంకోర్టు ఆదేశాలు రావడంతో రంగనాథ్ స్పందించారు. ఆ ఆదేశాలు హైడ్రాకు వర్తించవని స్పష్టం చేశారు.

# ఖైరతాబాద్ మెట్రోకు ప్రయాణికుల తాకిడి

**గేట్లు మూసేసిన మెట్రో అధికారులు**

హైదరాబాద్,సెప్టెంబర్ 17 :భాగ్యనగరంలో వినాయక నిమజ్జనం కార్యక్రమం కనుల పండువగా సాగుతోంది. వేలాది విగ్రహాలు వడి వడిగా గంగమ్మ ఒడికి చేరేందుకు వస్తున్నాయి. నగరం నలుమూలల నుంచి వినాయక విగ్రహాని హుస్సేన్ సాగర్ తీరానికి చేరుతుండటంతో ఆయా రూట్లలో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. దీంతో ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుంటున్నారు. ఆర్టీసీ బస్సులను, మెట్రో ట్రైన్‌ను ఆశ్రయిస్తున్నారు. ముఖ్యంగా ఖైరతాబాద్ పరిసరాల్లో జనం తాకిడీ అధికంగా ఉంది. హుస్సేన్ సాగర్‌లో వినాయక నిమజ్జనం కార్యక్రమాన్ని వీక్షిస్తున్న ప్రజలు తిరుగుప్రయాణంలో మెట్రో ట్రైన్‌ను ఆశ్రయిస్తున్నారు. అయితే, దీంతో ఖైరతాబాద్ మెట్రో స్టేషన్‌లో ప్రయాణికుల రద్దీ విపరీతంగా ఉంది. ప్రయాణికుల రద్దీ అధికంగా ఉండటంతో మెట్రో అధికారులు ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ గేట్లు మూసివేశారు. మొత్తంగా తెరిచి ఉంచకుండా.. 10 నిమిషాలకు ఒకసారి ఎంట్రీ వద్ద గేట్లు తెరిచి ప్రయాణికులను లోపలికి పంపిస్తున్నారు. ఈ విధానంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు బస సర్వీసులు కూడా ఫుల్ అవుతున్నాయి. బస్సులన్నీ ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి.ల÷రతాబాద్ పరిసరాల్లో ఇసుకేస్తే రాలనంత జనం ఉన్నారు. మ- రోవైపు.. ప్రజల రద్దీ దృష్ట్యా పోలీసులు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పటేల్ కృషితోనే తెలంగాణకు విమోచనం



**మొదటి పేజీ తరువాయి**

దుయ్యబట్టారు. భర్కత్ పురలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. హైదరాబాద్ విమోచనానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ విశేష కృషి చేశారని కేంద్రహోంమత్రి అన్నారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చినా హైదరాబాద్‌కు మాత్రం వెంటనే రాలేదన్నారు. నిజాం, రజాకార్ల ఆగడాలకు.. ఆపరేషన్ పోలో ద్వారా పటేల్ ముగింపు పలికారనికొనియాడారు. పటేల్ పోలీస్ యాక్షన్‌తో నిజాం సైన్యం తలవంచిందన్నారు. పటేల్ చేపట్టిన ఆపరేషన్ పోలోతో నిజాం తలవంచారని..13 నెలల తర్వాత తెలంగాణకు స్వాతంత్ర్యం సిద్ధించిందఽ న్నారు. పటేల్ లేకపోతే హైదరాబాద్ విమోచనానికి మరింత సమయం పట్టేదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నిజాం పాలన నుంచి విముక్తి లభించి 75 ఏళ్లు గడిచినా

ఎవరూ విమోచన దినోత్సవ వేడుకలు జరపడానికి ముందుకు రాలేదని కేంద్రమంత్రి అన్నారు. ఇన్నాళ్లూ ఈ వేడుకలు నిర్వహించడానికి ఏ ప్రభుత్వమూ సాహసించలేదని పేర్కొన్నారు. విమోచన దినోత్సవం నిర్వహించేందుకు అన్ని పార్టీలు భయపడ్డాయని తెలిపారు. ఈ వేడుకలను వైభవంగా నిర్వహించాలని ప్రధాన మంత్రి మోదీ ప్రకటన చేసిన తర్వాతే మిగతా పార్టీలు నిద్రలో నుంచి మేల్కొన్నాయని వ్యాఖ్యానించారు. నిజాం, రజాకార్ల ఆగడాలకు ఆపరేషన్ పోలో ద్వారా సర్దార్ పటేల్ ముగింపు పలికారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేక పోరాటంలో ఎందరో ప్రాణాలు అర్పించారు. హైదరాబాద్ స్వాతంత్య్రం కోసం ఎందరో సైనికులు ప్రాణాలు అర్పించారని తెలిపారు. రజాకార్లు గ్రామాల్లో హత్యలు, మహిళలపై అత్యాచారాలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. నిజాం పాలనలో మహిళలపై లెక్కలేనన్ని ఆగడాలు జరిగాయన్నారు. జలియన్‌వాలాబాగ్ తరహా ఘటన గుండ్రాంపల్లిలో జరిగిందని.. ఆ ఘటనలో ఎంతో మంది నేలకొరిగారని పేర్కొన్నారు. తెలంగాణను పాలించిన పార్టీలన్నీ ఓటు బ్యాంకు కోసమే పనిచేశాయన్నారు. విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించలేదన్నారు. విమోచనోత్సవాలతో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ పరిసరాలు శోభాయ మానంగా మారాయి. పోలీసుల కవాతులు, వీవీఐపీల రాక, కళాకారుల నృత్యాలతో విమోచన వేడుకలు నభూతో నభవిష్యత్ అన్నట్లుగా సాగాయి. వేడుకల్లో కళాకారులు నృత్యాలతో అలరించారు. తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా సంప్రదాయ వస్త్రాలంకరణలో ప్రదర్శనలు ఇచ్చారు. మూడు రాష్ట్రా కళారూపకాల ప్రదర్శనతో పరేడ్ గ్రౌండ్స్ పరిసరాలు మార్మోగాయి. డప్పుదరువులు, ఒగ్గు కథలతో కళాకారులు హోరెత్తించారు.

**తెలంగాణ విమోచనమే ..విలీనం కానేకాదు!**

**చరిత్రను కించపరచవద్దన్న బండి**

పరేడ్ గ్రేండ్స్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ విమోచన దినోత్సవానికి సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించామని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. బీజేపీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల సందర్భంగా మాట్లాడిన ఆయన.. ఈ రోజు విమోచన దినోత్సవమే పునరుద్ఘాటించారు. విమోచన దినోత్సవం జరపక పోవడం తెలంగాణ ప్రజలను అవమాన పరచడమేనని అన్నారు. చరిత్రను తెరమరుగు చేసే ప్రసక్తే లేదన్నారు. మజ్లిస్ నేతలకు భయపడి తెలంగాణ ప్రభుత్వం ప్రజాపరిపాలన దినోత్సవం జరుపుతోందని బండి సంజయ్ ఆరోపించారు. తెలంగాణ స్వాతంత్య్ర దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అభాసుపాలు చేస్తుందన్నారు. ఒవైసీ కుటుంబానికి రేవంత్ కూడా దాసోహం అయ్యారని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించిన తర్వాతనే కదలిక వచ్చిందని అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవంలో భాగంగా.. భాజపా రాష్ట్ర కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పార్టీ నేతలు నివాళులు అర్పించారు. అనంతరం దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఏడాది తర్వాత తెలంగాణకు నిజాం పాలన నుంచి విముక్తి లభించిందని బండి సంజయ్ పేర్కొన్నారు. ఈ ఏడాదిపాటు ప్రజలు ఎంతో నరకయాతన అనుభవించి, భరించారని తెలిపారు. ఆనాడు తెలంగాణ మహిళలపై నిజాం సంస్థానం చేసిన అకృత్యాలు అత్యంత ఘోరమైనవని ఆయన వాపోయారు. తరవాత నాటి భారతదేశ హోంమంత్రి పటేల్ సెప్టెంబర్ 13న ఆపరేషన్ పోలోను ప్రారంభిస్తే, 17వ తేదీన ప్రజలకు విముక్తి లభించిందని, దీన్నే తెలంగాణ విమోచన దినోత్సవంగా నేడు జరుపుకుంటున్నామన్నారు. ఈ పోరాటంలో చాకలి ఐలమ్మ, దొడ్డి

కొమురయ్య లాంటి ఎందరో మహానుభావులు నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. వీరి అందరి త్యాగాల ఫలితమే నేడు ఈ తెలంగాణ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని భాజపా ఎన్నో ఏళ్లుగా పోరాటం చేసిందని బండి సంజయ్ అన్నారు. ఎందరో త్యాగాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణలో ఇంత ఘోరమైన పరిస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు.

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్, ఎమ్మెల్యే రఘునందన్‌రావు సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు నివాళు లర్పించారు. హైదరాబాద్‌ను పాకిస్థాన్‌లో కలపాలని నిజాం చూశారు. దేశ సమైక్యతకు సర్దార్ బలమైన నిర్ణయాలు తీసుకొన్నారు. విలీనం విషయంలో వివాదాలు అవసరం లేదు. దేశ సమైక్యత కోసం అందరూ ముందుకు కదలాలని అన్నారు.

# చరిత్ర సృష్టించిన సీఎం రేవంత్

**వినాయక నిమజ్జనోత్సవాల ప్రత్యక్ష పరిశీలన.. ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు**




హైదరాబాద్,సెప్టెంబర్17 : వినాయక నిమజ్జనోత్సవంలో పాల్గొన్న తొలి సిఎంగా సిఎం రేవంత్ రెడ్డి చరిత్ర సృష్టించారు. పబ్లిక్ గార్డెన్స్‌లో జెండా ఆవిష్కరణ అనంతరం నేరుగా ఆయన నెక్లెస్ రోడ్డుకు చేరారు. ట్యాంక్ బండ్ పై నిమజ్జనం క్రేన్స్ వద్ద పరిస్థితులను పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. జీహెచ్‌ఎంసీ కార్మికురాలిని పలకరించి సమస్యలు తెలుసుకున్నారు. క్రేన్ డ్రైవర్స్, ఇతర సిబ్బంది అప్పుడప్పుడు విశ్రాంతి తీసుకునేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. మూడు షిఫ్టుల్లో డ్రైవర్స్ ,ఇతర సిబ్బందికి విధులు కేటాయించేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారుకు సూచించారు. నిమజ్జనం పక్రియ ముగిసే వరకు అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఎప్పటికపుడు పరిస్థితులను అంచనా వేస్తూ అలెర్ట్ గా ఉండాలని పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసారు. ఈ సందర్భంగా కైరతాబాద్ గణెళిశ్ నిమజ్జనాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు. సిఎం వెంట మేయర్ విజయలక్ష్మి, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ , ఎమ్మెల్యే దానం నాగేందర్ డిజిపి , కమిషనర్, జిహెచ్ఎంసి కమిషన్ ఆమ్రపాలి తదితరులు ఉన్నారు. మ- రోవైపు భాగ్యనగరంలో గణెళిష్ నిమజ్జనం అశేష భక్తజనం మధ్య కోలాహలంగా సాగింది. మంగళవారం మధ్యాహ్నం ఖైరతాబాద్ మహాగణపతి వేలాది మంది భక్తుల జయ జయ ధ్వానాల మధ్య గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. వేలాది విగ్రహాలు నిమజ్జనానికి తరలివచ్చాయి. ఈ క్రమంలో హుస్సేన్ సాగర్ పరిసరాలు భక్తజన సంద్రంగా మారాయి. విపరీతమైన రద్దీతో ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ గేట్లను సిబ్బంది మూసేశారు. పది నిమిషాలకోసారి గేట్లు తెరిచి ప్రయాణికులను లోపలికి అనుమతించేలా చర్యలు చేపట్టారు. దీనిపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అటు, ఖైరతాబాద్ మెట్రో స్టేషన్‌తో పాటు బస్టాప్స్ సైతం కిక్కిరిసిపోయాయి. 70 అడుగుల ఖైరతాబాద్ గణెళిశుని భారీ విగ్రహ నిమజ్జనాన్ని కనులారా వీక్షించేందుకు వేలాదిగా భక్తులు తరలిరావడంతో ఈ పరిస్థితి నెలకొంది. ట్యాంక్ బండ్, ఎన్టీఆర్ మార్గ్, తెలుగు తల్లి ఫ్లైవర్, సచివాలయం, ఐమాక్స్ మార్గాలు జనసంద్రంగా మారాయి. ఈ క్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు. దాదాపు 25 వేల మంది పోలీస్ సిబ్బంది బందోబస్తు విధుల్లో నిమగ్నమయ్యారు.







# జోరుగా.. హుషారుగా!

## నెట్స్‌లో శ్రమించిన టీమిండియా

## కోహ్లీ, రోహిత్ సాధన జైస్వాల్‌కు బుమ్రా పరీక్ష

చెన్నై: బంగ్లాదేశ్‌తో తొలి టెస్ట్ నేపథ్యంలో భారత జట్టు నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తోంది. ఎంపిక చేసిన 16 మంది టీమిండియా సభ్యులు సోమవారం జరిగిన శిక్షణ శిబిరంలో చెమటోడ్చారు. గతవారమే ఇక్కడకు చేరుకొన్న రోహిత్ సేనకు ఇది మూడో ప్రాక్టీస్ సెషన్. బంగ్లాతో రెండు టెస్ట్‌ల సిరీసలో భాగంగా గురువారం నుంచి తొలి మ్యాచ్ జరగనుంది. తొలి విడతలో కోహ్లీతోపాటు యశస్వి జైస్వాల్ పక్కపక్క నెట్స్‌లో సాధన చేశారు. వీరిద్దరూ బుమ్రా, అశ్విన్‌ను ఎదుర్కొన్నారు. అయితే, జైస్వాల్‌ను మాత్రం తన పేస్, స్వింగ్‌తో తీవ్రంగా పరీక్షించిన బుమ్రా.. రెండుసార్లు వికెట్లను గిరాటేశాడు. స్థానిక బౌలర్లను ఎదుర్కోవడంలో కూడా యశస్వి తడబడ్డాడు. ఆ తర్వాత రోహిత్ శర్మ, గిల్, సర్ఫరాజ్ ప్రాక్టీస్ చేశారు. బంగ్లా స్లో బౌలర్లను దృష్టిలో ఉంచుకొని రోహిత్ ఎక్కువగా స్పిన్ బౌలింగ్‌ను ఎదుర్కొన్నాడు. జడేజా, రిషభ్ పంత్‌తోపాటు సిరాజ్ కూడా స్థానిక బౌలర్ల బౌలింగ్‌లో సాధన చేశారు. భారత్ మరో రెండు నెట్ సెషన్స్‌లో పాల్గొనే అవకాశం ఉంది. చెపాక్ వికెట్ సాధారణంగా స్పిన్నర్లకు అనుకూలించనున్న నేపథ్యంలో తుది జట్టులో జడేజా, అశ్విన్, కుల్దీపలకు చోటు దక్కే చాన్సులుండగా.. బుమ్రా, సిరాజ్ పేస్ భారాన్ని మోయనున్నారు. ఇదే జరిగితే అక్షర్ పటేల్‌కు తుది జట్టులో చోటు కష్టమే..! ఇక, బ్యాటింగ్ విషయానికొస్తే రెండేళ్ల తర్వాత పంత్ టెస్టులోకి రీఎంట్రీ ఖాయంగా కనిపిస్తుండడంతో.. ఇంగ్లండ్‌తో సిరీసలో ఆకట్టుకొన్న వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్‌ను బెంచ్‌కే పరిమితం చేసే అవకాశాలున్నాయి.

కాగా, చెన్నై వేడి వాతావరణంలో జట్టు ప్రాక్టీస్ చేసిన తీరుపై ఫీల్డింగ్ కోచ్ దిలీప్ సంతృప్తి వ్యక్తం చేశాడు. ఆటగాళ్లను రెండు గ్రూప్‌లుగా చేసి క్యాచింగ్ ప్రాక్టీస్ పోటీని నిర్వహించినట్టు తెలిపాడు. ఇందులో తక్కువ తప్పులు చేసిన కోహ్లీ టీమ్ గెలిచిందని చెప్పాడు.

**బంగ్లా కూడా..**


ఆదివారం ఇక్కడకు చేరుకొన్న బంగ్లా తొలి నెట్ సెషన్‌లో పాల్గొంది. బ్యాటర్లు సాధన చేస్తున్న వీడియోను బంగ్లా క్రికెట్ బోర్డు నెట్‌లో పోస్టు చేసింది. బ్యాటర్లు లిట్టన్ దాస్, హసన్ జాస్, జకీర్ హసన్, షద్మన్ ఇస్లాం తమ ఫుట్‌వార్క్‌ను మెరుగుపరచుకొంటూనే విభిన్న రకాల షాట్లను ప్రాక్టీస్ చేశారు. పేసర్ నహీద్ రాణాతోపాటు స్పిన్నర్లు కూడా బ్యాటర్లను ఇబ్బందిపెట్టడానికి ప్రయత్నించారు. ఇంగ్లండ్‌లో కౌంటీలు ఆడుతున్న షకీబల్ జట్టులో చేరే అవకాశం ఉంది.

**తేలిగ్గా తీసుకొంటే..!**
**హెచ్చరించిన గవాస్కర్**

బంగ్లాను ఏమాత్రం తేలిగ్గా తీసుకొన్నా పరాభవం తప్పదని టీమిండియాను మాజీ ఆటగాడు సునీల్ గవాస్కర్ హెచ్చరించాడు. పాకిస్థాన్‌ను వైట్‌వాష్ చేసిన బంగ్లా.. మరో సంచలనం కోసం తీవ్రంగా పోరాడే అవకాశం ఉందని చెప్పాడు. 'రెండు టెస్టుల్లోనూ పాక్‌ను ఓడించి తన సత్తా ఏమిటో బంగ్లా ప్రపంచానికి తెలియజేసింది. కొన్నేళ్ల కిందట ఆదేశ పర్యటకు వెళ్లిన మనల్ని దాదాపుగా ఓడించినంత పనిచేసింది. ఆ జట్టులో సీనియర్లతోపాటు కుర్రాళ్లు అదరగొడుతున్నారు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఆధిపత్యం ఎలా చెలాయించాలో వారు వేగంగా నేర్చుకొంటున్నార'ని గవాస్కర్ అన్నాడు. వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప ఫైనల్ చేరుకోవాలంటే స్వదేశంలో జరిగే ప్రతీ టెస్ట్ భారత్‌కు ఎంతో కీలకమని చెప్పాడు.

**సచిన్ రికార్డుకు చేరువలో రోహిత్**

బంగ్లాతో సిరీస్ లో రోహిత్ శర్మను అనేక రికార్డులు ఊరిస్తున్నాయి. బంగ్లాపై మూడు ఫార్మాట్లలో అత్యధిక పరుగులు సాధించిన భారత బ్యాటర్లులో కోహ్లీ 1577 రన్స్‌తో టాప్‌లో ఉండగా.. సచిన్ టెండూల్కర్ (1316 పరుగులు) రెండో స్థానంలో నిలిచాడు. రోహిత్ (1296 రన్స్) మరో 21 పరుగులు సాధిస్తే మాస్టర్ రికార్డును అధిగమించే అవకాశం ఉంది.



## కాంచన సీరిస్‌లో పూజా హెగ్డే పేరు పరిశీలన

దర్శక నటుడు, నిర్మాత రాఘవ లారెన్స్ కథానాయకుడిగా వచ్చిన 'కాంచన' సిరీస్‌లో భాగంగా త్వరలో నాలుగో భాగం తెరకెక్కనుంది. ఇందులో హీరోయిన్‌గా బుట్టబొమ్మ పూజా హెగ్డేను తీసుకునేందుకు సంప్రదింపులు జరుపుతున్నారు. ఒకవైపు ఇతర దర్శకులతో కలిసి పనిచేస్తున్న రాఘవ లారెన్స్.. మరోవైపు 'కాంచన-4' స్క్రిప్టును కూడా సిద్ధం చేసుకున్నారు. ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో ఉన్నత సాంకేతిక ప్రమాణాలతో తెరకెక్కించాలని ఆయన నిర్ణయించారు. దీనికి అనుగుణంగానే ఈ స్టోరీ విన్న తర్వాత గోల్డ్‌మైన్స్ నిర్మాణ సంస్థ ముందుకు వచ్చింది. దీంతో ఈ సంస్థతో కలిసి రాఘవ లారెన్స్ కాంచన నాలుగో భాగాన్ని సెట్స్‌పైకి తీసుకెళ్లనున్నారు. గత మూడు చిత్రాల తరహాలోనే నాలుగో భాగాన్ని కూడా ప్రేక్షకులను అలరించేలా కథను సిద్ధం చేశారు. ఈక్రమంలో ముందుగా మృణాల్ ఠాకూర్, మాళవిక మోహనన్ పేర్లు వినిపించినప్పటికీ తాజాగా హీరోయిన్‌గా పూజా హెగ్డేను తీసుకునేందుకు సంప్రదింపులు జరుపుతున్నట్టు కోలీవుడ్ వర్గాల సమాచారం. కాగా, గోల్డ్‌మైన్స్ నిర్మాణ సంస్థ అనేక తమిళ హిట్ చిత్రాలను హిందీలోకి అనువాదం చేసి విడుదల చేసింది. లారెన్స్ ప్రస్తుతం నటిస్తోన్న హంటర్ చిత్రాన్ని కూడా ఈ సంస్థే నిర్మిస్తుండడం గమనార్హం.


## భారీగా పెరిగిన టీ20 ప్రపంచకప్ ప్రైజ్ మనీ

ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ ప్రైజ్ మనీని ప్రకటించింది. టీ20 ప్రపంచకప్ గెలిస్తే మహిళలకు పురుషులతో సమానంగా ప్రైజ్ మనీ లభిస్తాయన్నది పెద్ద వార్త. మహిళల టీ20 ప్రపంచకప్‌లో విజేతగా నిలిచిన జట్టుకు ఇప్పుడు 23 లక్షల 40 వేల యూఎస్ డాలర్లు అంటే రూ.19 కోట్ల 59 లక్షలు అందజేయనున్నట్లు ఐసీసీ ప్రకటించింది. టీ20 ప్రపంచకప్ 2024లో ఛాంపియన్‌గా నిలిచినందుకు టీమ్ ఇండియాకు ఇంత మొత్తం వచ్చింది. టీ20 ప్రపంచకప్ ఫైనల్లో దక్షిణాఫ్రికాపై టీమిండియా ఘన విజయం సాధించింది. మహిళల టీ20 ప్రపంచకప్ అక్టోబర్ 3 నుంచి ప్రారంభం కానుంది. ఈ టోర్నీ బంగ్లాదేశ్ నుంచి యూఏఈకి మారింది. %×జజ% మహిళల %ు%20 ప్రపంచ కప్ 2024 %×జజ% టోర్నమెంట్ అని ప్రకటించింది. దీనిలో మహిళలు పురుషులతో సమానంగా ప్రైజ్ మనీని అందుకుంటారు. ఇది ఆట చరిత్రలో ఒక ముఖ్యమైన విజయం. గత మహిళల టీ20 ప్రపంచకప్ విజేతకు 1 మిలియన్ అమెరికన్ డాలర్లు అందాయి. పురుషుల, మహిళల %ు%20 ప్రపంచ కప్ రెండింటికీ సమాన మ్యాచ్ ఫీజును కలిగి ఉండాలనే నిర్ణయం జులై 2023లో తీసుకున్నారు. %×జజ% తన వార్షిక సమావేశంలో ప్రైజ్ మనీని గతంలో షెడ్యూల్ చేసిన 2030 షెడ్యూల్ కంటే ఏడేళ్ల ముందు సమానంగా చేయాలని నిర్ణయించింది. ప్రపంచ కప్‌లో పురుషులు, మహిళలకు సమాన ప్రైజ్ మనీని కలిగి ఉన్న మొదటి ప్రధాన క్రీడగా క్రికెట్ అవతరించింది. మహిళల టీ20 ప్రపంచకప్‌లో విజేతగా నిలిచిన జట్టుకు 23 లక్షల 70 వేల డాలర్లు, రన్నరప్‌గా నిలిచిన జట్టుకు 11 లక్షల 70 వేల డాలర్ల ప్రైజ్ మనీ లభిస్తుంది. గతేడాది రన్నరప్‌గా నిలిచిన దక్షిణాఫ్రికా జట్టు ఐదు లక్షల డాలర్లు అందుకుంది. ఈ విధంగా కూడా 134 శాతం పెరిగింది. మహిళల %ు%20 ప్రపంచ కప్ సెమీ-ఫైనల్స్‌లో ఓడిపోయిన జట్లకు ఇప్పుడు %వి%675,000 అందజేయనుంది. ఇది 2023లో %వి%210,000 నుంచి పెరిగింది. ఈ విధంగా, టోర్నమెంట్ మొత్తం ప్రైజ్ మనీ %వి% 7,958,080 అవుతుంది. ఇది గత సంవత్సరం మొత్తం %వి% 24 లక్షల 50 వేల కంటే 225 శాతం ఎక్కువ. మహిళల టీ20 ప్రపంచకప్‌లో గ్రూప్ స్టేజ్ నుంచి ఎలిమినేట్ అయిన జట్లకు 31,154 డాలర్లు, సెమీఫైనల్‌కు చేరుకోలేకపోయిన ఆరు జట్లకు వారి తుది స్థానాల ఆధారంగా మొత్తం %వి%13 లక్షల 50 వేల ప్రైజ్ మనీ లభిస్తుంది.

## ట్రిపుల్ సెంచరీకి చేరువలో కుల్దీప్ యాదవ్!



చెన్నై వేదికగా సెప్టెంబర్ 19 నుండి భారత్, బంగ్లాదేశ్ మధ్య మొదటి టెస్ట్ ప్రారంభం కానుంది. స్పిన్‌కు స్వర్గధామమైన చెన్నై పిచ్‌పై స్పిన్నర్లు చెలరేగనున్నారు. ఈ క్రమంలో భారత చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ అరుదైన రికారుపై కన్నేశాడు. చెన్నై టెస్ట్‌లో కుల్దీప్ మరో ఆరు వికెట్లు తీస్తే.. అంతర్జాతీయ క్రికెట్‌లో 300 వికెట్ల మైలురాయిని అందుకుంటాడు. ఇప్పటివరకు 12 టెస్ట్‌ల్లో 53, 106 వన్డేల్లో 172, 40 టీ20ల్లో 69 వికెట్లు పడగొట్టాడు. కుల్దీప్ యాదవ్ టెస్ట్‌ల్లో 4, వన్డేల్లో 2, టీ20ల్లో 2 సార్లు ఐదు వికెట్ల ఘనతలు సాధించాడు. టెస్ట్, వన్డేల్లో ఇది సాధ్యమే అయినా.. టీ20ల్లో ఐదు వికెట్స్ ఘనత సాధించడం మాములు విషయం కాదు. అందులోనూ రెండుసార్లు ఈ ఘనత అందుకున్నాడు. అంతేకాదు ఈ చైనామన్ స్పిన్నర్ రెండు వన్డే హ్యాట్రిక్‌లు కూడా తీశాడు?. అంతర్జాతీయ క్రికెట్‌లో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా స్పిన్ దిగ్గజం అనిల్ కుంబ్లే (953) ఉన్నాడు. భారత్ తరఫున అంతర్జాతీయ క్రికెట్‌లో 300 వికెట్ల మార్కును 12 మంది దాటారు. కుల్దీప్ 13వ బౌలర్‌గా నిలవనున్నాడు.



## ఆ ఇల్లు అమ్మక తప్పలేదు

'ఇల్లు కట్టి చూడు.. పెళ్లి చేసి చూడు' అనేది ఒకప్పటి సామెత. దానికి పొడిగింపుగా 'సినిమా తీసి చూడు' అని చేర్చుకోవాల్సి వస్తోంది ఇప్పుడు. ఇందుకు తాజా ఉదాహరణ బాలీవుడ్ నటి. దర్శకురాలు కంగనా రనౌత్. ఆమెకు ముంబైలో బాంద్రా ప్రాంతంలోని పాలీ హిల్ లో ఓ ఖరీదైన బంగ్లా ఉంది. 2017లో రూ. 20 కోట్లకు దీన్ని కొన్నారు కంగనా. నిబంధనలకు విరుద్ధంగా ఉందని 2020లో ఈ బంగ్లాలోని కొంత భాగాన్ని బొంబాయి మున్సిపల్ కార్పొరేషన్ కూల్చివేయడంతో అప్పట్లో కంగనా అధికార పార్టీని తీవ్రంగా విమర్శించారు. ఇప్పుడు అదే బంగ్లాను అమ్మేశారు కంగనా. కారణం.. ఆమె దర్శకత్వంలో రూపుదిద్దుకున్న 'ఎమర్జెన్సీ' సినిమా. జీ స్టూడియోస్‌తో కలసి ఆమె నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 6న విడుదల కావాలి. కానీ సెన్సార్ సర్టిఫికెట్ రాని కారణంగా విడుదల వాయిదా పడింది. ఇప్పటికే ఆ సినిమా మీద చాలా డబ్బు పెట్టిన కంగనా మిగిలిన ఖర్చుల కోసం బంగ్లాను కూడా అమ్మేశారు. 'నా దృష్టిలో ఆస్తులు అనేవి అవసరం వచ్చినప్పుడు ఆదుకొనేవే. అందుకే బంగ్లా అమ్మేశాను' అని చెప్పారు కంగనా. రూ. 32 కోట్లకు అమ్మకం జరిగిందని సమాచారం.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com